# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 332 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, మంగళవారం.01.04.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## జనజీవన స్రవంతిలోకి 50 మంది మావోయిస్టులు



హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 31

చత్తిస్ ఘడ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లాలో పెద్ద సంఖ్యలో నక్సలైట్లు పోలీసుల ఎదుట లొంగిపోయారు.మొత్తం 50 మంది మావోయిస్టులు 14 మంది తలలపై 68 లక్షల రివార్డు ఉన్నట్లు ఆదివారం పోలీసులు వెల్లడించారు. ప్రధాని మోడీ ఆదివారం ఛత్తీస్‌గఢ్ పర్యటనకు ముందు కీలక పరిణామం చోటుచేసుకుంది. 50 మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపో యారు. శనివారం సుక్మా జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. దాదాపు 18 మంది మావోయిస్టులు హతమయ్యారు. ఇలా మూడు నెలల కాలంలో మొత్తం 100 మందికిపైగా మావోయి స్టులు చనిపోయారు. అయితే ఆదివారం ప్రధాని మోడీ ఛత్తీస్‌గఢ్‌లో పర్యటించనున్నారు. ఈ మధ్య మావోయిస్టులకు వరుస దెబ్బలు ఎదురవు తున్నాయి. ఈ నేపథ్యంలో అనూ హ్యంగా 50 మంది మావో యిస్టులు లొంగిపోవడం చర్చనీయాంశంగా మారింది. ఇదిలా ఉంటే ఇందులో 14 మంది మావోయిస్టులపై రూ.68 లక్షల రివార్డ్స్ ఉన్నాయి. ఉద్యమంలో ఏర్పడిన విభేదాలలు కారణంగా లొంగిపోయినట్లు బీజాపూర్ సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ జితేంద్రకుమా ర్ యాదవ్, వెల్లడించారు. మావోలు సీఆర్‌పీఎఫ్ అధికారుల ముందు లొంగిపోయారని ఆయన తెలిపారు. ఆయుధాలు అప్పగించి నట్లు తెలిపారు. ఇదిలా ఉంటే ఉద్యమం విడిచిపెట్టి ప్రజా స్రవంతిలోకి వచ్చే మావోలకు ప్రభుత్వం పునరావాసం కల్పిస్తుందని ఎస్పీ పేర్కొన్నారు.

## దాల్మియా సిమెంట్ ఉత్పత్తి సామర్థ్యం పెంపు

నివాస్ న్యూస్ ప్రతినిధి

న్యూఢిల్లీ : ప్రముఖ సిమెంట్ కంపెనీల్లో ఒక్కటైన దాల్మియా భారత్ లిమిటెడ్ గడిచిన 2024-25 ఆర్థిక సంవత్సరంలో 49.50 మిలియన్ టన్నుల సిమెంట్ ఉత్పత్తి సామర్థ్యాన్ని సాధించినట్లు వెల్లడించింది. బీహార్‌లోని రోహతాస్ సిమెంట్ వర్క్స్ ప్లాంట్‌లో అదనంగా 0.5 మిలియన్ టన్నుల వాణిజ్య ఉత్పత్తి ప్రారంభించడం ద్వారా ఈ లక్ష్యాన్ని చేరుకున్నట్లు వెల్లడించింది. బీహార్, జార?ండ్, పశ్చిమ బెంగాల్, ఒడిశాలో తయారీ యూనిట్లను కలిగి ఉంది. దేశంలోని మొత్తం సిమెంట్ ఉత్పత్తిలో దాల్మియా సిమెంట్ నాలుగో స్థానంలో ఉంది.

## బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో కీలక పరిణామం

ఐదుగురితో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు




హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 31

సిట్ ఏర్పాటు చేస్తూ డీజీపీ జితేందర్ ఉత్తర్వులు సిట్ ప్రధాన అధికారిగా ఐజీ రమేశ్ నియామకం సభ్యులుగా సింధు శర్మ, వెంకటలక్ష్మీ, చంద్రకాంత్, శంకర్ బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేసింది. సిట్ ఏర్పాటు చేస్తూ డీజీపీ జితేందర్ ఉత్తర్వులు జారీ చేశారు. సిట్ ప్రధాన అధికారిగా ఐజీ రమేశ్‌ను నియమించారు. ఇందులో సభ్యులుగా ఎస్పీలు సింధు శర్మ, వెంకటలక్ష్మి, అదనపు ఎస్పీలు చంద్రకాంత్, శంకర్ ఉన్నారు. ఇక బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో ఇప్పటికే పంజాగుట్టతో పాటు సైబరాబాద్, మియాపూర్ పోలీస్ స్టేషన్లలో 25 మంది సెలబ్రిటీలపై కేసులు నమోదయ్యాయి. ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకున్న ప్రభుత్వం ఇప్పుడు సిట్‌ను ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. దీనిపై నెలన్నర రోజుల్లో పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని డీజీపీ జితేందర్ సిట్‌ను ఆదేశించారు.

## రాజీవ్ యువ వికాస్ పథకానికి గడువు పెంపు !




హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చ్ 31

రాజీవ్ యువ వికాస్ పథకానికి వీలైనంత ఎక్కువమంది అర్హులైన యువకులు దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం రాజీవ్ యువ వికాసం పథకంపై హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారులు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇందులో భాగంగా వీడియో కాన్ఫరెన్స్ లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి కలెక్టర్ జితేష్ వి పాటిల్ పాల్గొన్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జిల్లా కలెక్టర్కు పలు సూచనలు చేశారు. అర్హులైన వారు ఏప్రిల్ 14, 2025 లోపు దరఖాస్తు చేసుకునే విధంగా అధికారులు నిరుద్యోగ యువతకు అవగాహన కల్పించాలన్నారు. 50 వేల రూపాయల లోపు రుణం వంద శాతం మాఫీ, లక్ష రూపాయల లోపు రుణం 90 శాతం మాఫీ, లక్ష నుంచి రూ.2 లక్షల వరకు 80 శాతం రాయితీ. 2 లక్షల రూపాయల నుంచి రూ.4 లక్షల వరకు 70 శాతం రాయితీ లభిస్తుంది. రాయితీ పోను మిగిలిన మొత్తాన్ని బ్యాంకు లోన్ల ద్వారా అందిస్తారు. ఈ పథకం కుటుంబంలో ఒక్కరికే వర్తిస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 1.50 లక్షల లోపు ఉండాలని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 2 లక్షల లోపు ఉండాలన్నారు. అర్హులందరూ దరఖాస్తులు చేసుకున్న తర్వాత సంబంధిత పత్రాలన్నింటినీ మున్సిపల్ లేదా ఎంపీడీవో కార్యాలయాల్లో అందించాలన్నారు. అలాగే ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకున్న తర్వాత కలెక్టరేట్ కార్యాలయాలలో, ఎంపీడీవో ఆఫీసులలో, మున్సిపల్ కార్యాలయాలలో ప్రజా పాలన హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేసినందున అక్కడ ఉన్న సిబ్బంది తప్పనిసరిగా ఫిజికల్ గా అప్లికేషన్లు తీసుకొని కరెక్ట్ గా ఉన్నది లేనిది చెక్ చేయాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరం నుంచి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ.. రాజీవ్ యువ వికాసం పథకానికి వీలైనంత ఎక్కువమంది అర్హులు దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

ఇప్పటికే ఆయా శాఖల ద్వారా పలుమార్లు పత్రిక ప్రకటనలు ఇచ్చామన్నారు. గ్రామీణ స్థాయిలో రాజీవ్ యువ వికాసం పథకానికి ఎక్కువ మంది దరఖాస్తులు చేసుకునే విధంగా యువతను ప్రోత్సహించే విధంగా అధికారులను ఆదేశించామన్నారు. నిరుద్యోగులైన యువత ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకొని ఎంపీడీవో కార్యాలయాల్లో అందజేసిన తర్వాత వాటిని తీసుకొని కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన హెల్ప్ డెస్క్ లలో ఆన్లైన్లో ఎంట్రీ చేస్తున్నామని, సూచనల ప్రకారము హెల్ప్ డెస్క్ కార్యాలయంలో ఫిజికల్ గా అప్లికేషన్లు అందుబాటులో ఉంచి తీసుకుంటామని అన్నారు. జిల్లాలో రాజీవ్ యువ వికాసం పథకానికి ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులకు సంబంధించిన వివరాలను అధికారులకు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఇందిరా, మైనార్టీ అధికారి సంజీవరావు, ఎస్సీ కార్పొరేషన్ ఉపేందర్, ఎస్సీ వెల్ఫేర్ అధికారి అనసూయ, మెప్మా పిడి రాజేష్, డి ఆర్ డి ఓ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై టోల్ ఛార్జీల తగ్గింపు

### నేటి అర్ధరాత్రి నుంచి తగ్గింపు అమల్లోకి

### వచ్చే ఏడాది మార్చి 31 వరకు తగ్గింపు ధరలు

హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 31




తెలంగాణలో పంతంగి, కేతేపల్లి, ఏపీలో చిల్లకల్లు వద్ద టోల్‌ప్లాజాలు హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై ప్రయాణించే వారికి ఇది శుభవార్తే. ఈ మార్గంలో ప్రయాణించే వాహనాలకు టోల్ రుసుములను తగ్గిస్తూ జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏఐ) నిర్ణయం తీసుకుంది. నేటి అర్ధరాత్రి నుంచి ఈ నిర్ణయం అమల్లోకి రానుంది. హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి (65)పై తెలంగాణలో చౌటుప్పల్ మండలం పంతంగి, కేతేపల్లి మండలం కొర్లపహాడ్, ఏపీలో చిల్లకల్లు (నందిగామ) వద్ద టోల్‌ప్లాజాలు ఉన్నాయి. పంతంగి టోల్ ప్లాజా వద్ద కార్లు, జీపులు, వ్యాన్‌లకు ఒకవైపు రూ. 15, రెండు వైపులా అయితే రూ. 30, తేలికపాటి వాణిజ్య వాహనాలకు ఒకవైపు రూ. 25, ఇరువైపులా అయితే రూ. 40, బస్సు, ట్రక్కులకు ఒకవైపు ప్రయాణానికి రూ. 50, ఇరువైపులా అయితే రూ. 75 వరకు టోల్ తగ్గించారు. చిల్లకల్లు టోల్ ప్లాజా వద్ద అన్ని వాహనాలకు కలిపి ఒకవైపునకు రూ. 5, ఇరువైపులా అయితే రూ. 10 చొప్పున మాత్రమే టోల్ తగ్గించారు. అలాగే, 24 గంటల్లోపు తిరుగు ప్రయాణం చేస్తే అన్ని రకాల వాహనాలకు టోల్ రుసుములో 25శాతం మినహాయింపు ఉంటుంది. వచ్చే ఏడాది మార్చి 31 వరకు ఈ ధరలు అమల్లో ఉంటాయి.

తగ్గింపు అనంతరం ఇలా...

టోల్ తగ్గింపు అనంతరం పంతంగి టోల్ ప్లాజా వద్ద కారు, జీపు, వ్యాన్, లైట్ మోటారు వాహనానికి ఒకవైపు రూ. 80, ఇరువైపులా అయితే రూ. 115 వసూలు చేస్తారు. కొర్లపహాడ్ వద్ద ఒకవైపునకు రూ. 120, ఇరువైపులా అయితే రూ. 180, చిల్లకల్లు ప్లాజా వద్ద ఒకవైపునకు 105, ఇరువైపులా అయితే 155 వసూలు చేస్తారు.

లైట్ కమర్షియల్ వాహనం, లైట్ గూడ్స్ వాహనం, మినీ బస్సుకు పంతంగిలో ఒకవైపునకు రూ. 125, ఇరువైపులా అయితే రూ. 190, కొర్లపహాడ్‌లో వరుసగా రూ. 195, రూ. 295, చిల్లకల్లులో వరుసగా రూ. 165, రూ. 250 చొప్పున వసూలు చేస్తారు. బస్సు, లేదా ట్రక్కు (2 యాక్సిల్) వాహనాలకు పంతంగిలో ఒకవైపునకు రూ. 265, ఇరువైపులకు రూ. 395, కొర్లపహాడ్‌లో రూ. 410, రూ. 615, చిల్లకల్లు టోల్‌ప్లాజాలో రూ. 350, రూ. 520 వసూలు చేస్తారు. వాణిజ్య రవాణా వాహనాల(3 యాక్సిల్)కు పంతంగిలో ఒకవైపునకు రూ. 290, ఇరువైపులా అయితే రూ. 435, కొర్లపహాడ్‌లో వరుసగా రూ. 450, రూ. 675, చిల్లకల్లులో రూ. 380, రూ. 570 వసూలు చేస్తారు.

## తెలంగాణలో మక్కల కొనుగోళ్లకు సర్కారు గ్రీన్ సిగ్నల్

హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 31




రాష్ట్రవ్యాప్తంగా 341 సెంటర్లు ఏర్పాటు మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోళ్లు జరపనున్న ప్రభుత్వం ఈ యాసంగిలో 8.41 లక్షల ఎకరాల్లో రికార్డు స్థాయిలో సాగు హైదరాబాద్ యాసంగిలో సాగైన మక్కలను కొనేందుకు సర్కారు సిద్ధమవుతున్నది. రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాల్లో మద్దతు ధరతో మక్కలు కొనుగోలు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నది. ఉగాది తర్వాత నుంచి మక్కలు కొనుగోళ్లు చేపట్టనున్నట్లు ఇప్పటికే వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ప్రకటించారు. ఈ మేరకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. దీంతో ప్రభుత్వ నోడల్ ఏజెన్సీ మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో మక్కల కొనుగోళ్లకు రాష్ట్రవ్యాప్తంగా 341 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. ఈయేడు పెరిగిన పంట విస్తీర్ణానికి అనుగుణంగా కొనుగోలు సెంటర్లు ఏర్పాటు చేయనున్నారు. క్వింటాకు రూ.2,225 చొప్పున మద్దతు ధరతో ప్రభుత్వం మక్కలు కొనుగోలు చేయనుంది. ఇప్పటికే కొన్ని ప్రాంతాల నుంచి మక్కలు మార్కెట్‌కు వస్తుండగా, మరికొన్ని జిల్లాల్లో మార్కెట్‌కు వచ్చేందుకు సిద్ధంగా ఉన్నాయి. మార్కెట్‌కు వస్తున్న మక్కలకు క్వింటా రూ.2,150 వరకు ధరతో వ్యాపారులు కొంటున్నారు. జగిత్యాల, నిర్మల్ జిల్లాల్లో వ్యాపారులు మద్దతు ధర కంటే తక్కువకే కొనుగోలు చేస్తున్నారు. దీంతో ప్రభుత్వం మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దింపుతున్నది.

23 లక్షల టన్నుల దిగుబడి అంచనా

ఎకరానికి 30 నుంచి 40 క్వింటాళ్లు లేదా సగటున 27.70 క్వింటాళ్ల మక్కల దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారు. ఇప్పటి వరకు నమోదైన సాగు విస్తీర్ణం ప్రకారం 23.31 లక్షల టన్నుల దిగుబడి వస్తుందని భావిస్తున్నారు. ఇందులో 9.66 లక్షల టన్నులు మార్కెట్‌కు వచ్చే అవకాశం ఉండగా, కనీసం 3 లక్షల టన్నుల మక్కలను రైతుల నుంచి మార్క్‌ఫెడ్ కొనుగోలు చేసే అవకాశం ఉంది. మద్దతు ధరతో కొంటే ఎకరాకు అన్ని ఖర్చులు పోను రూ.50 వేల వరకు నికరాదాయం వస్తుందని రైతులు అంటున్నారు. యాసంగిలో గతంలో ఎన్నడూ లేని విధంగా 8.41 లక్షల ఎకరాల్లో మక్కలు వేసి రాష్ట్ర రైతులు రికార్డు సృష్టించారు. యాసంగి మక్కల సాధారణ సాగు విస్తీర్ణం 5.69 లక్షల ఎకరాలు కాగా, నిరుడు ఇదే టైమ్‌కు 6.65 లక్షల ఎకరాల్లో సాగైంది. ఈయేడు నిరుటి కంటే లక్షా 76 వేల ఎకరాలకు పైగా మక్కలు సాగయ్యాయని వ్యవసాయ శాఖ రాష్ట్ర ప్రభుత్వానికి అందించిన నివేదికలో వెల్లడించింది. 1,10,676 ఎకరాల్లో పంట సాగై ఖమ్మం జిల్లా టాప్‌లో ఉండగా, నిర్మల్ జిల్లా 1,05,041 ఎకరాలు, వరంగల్ జిల్లాలో 1,02,321 ఎకరాల్లో సాగయ్యాయి. నీటి వసతి ఎక్కువగా లేని ప్రాంతాల్లో రైతులు యాసంగిలో మక్కలు ఎక్కువగా వేశారు.

మక్కల కొనుగోళ్లకు ఏర్పాట్లు సిద్ధం

రైతుల నుంచి మక్కలు కొనేందుకు సిద్ధంగా ఉన్నాం. రైతులు నష్టపోకుండా మద్దతు ధరకే మక్కలు కొంటాం. ప్రభుత్వ ఆదేశాల మేరకు కొనుగోళ్లకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేశాం. 26 జిల్లాల్లో మార్కెట్ ధరలను బట్టి కొనుగోలు సెంటర్లను ప్లాన్ చేస్తున్నాం. శ్రీనివాస్ రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్, మార్క్‌ఫెడ్

## ఓరుగల్లు దద్దరిల్లిపోయేలా బీఆర్ఎస్ భారీ బహిరంగ సభటార్గెట్ ఫిక్స్

హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 31



ఏప్రిల్ 27వ తేదీన బీఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకలు నిర్వహించడానికి పార్టీ నేతలు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ఏప్రిల్ 27వ తేదీన హన్మకొండ జిల్లాలోని ఎల్కతుర్తి లో పార్టీ సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్స్ కు సన్నాహాలు మొదలుపెట్టారు. ఇక్కడ భారీ బహిరంగ సభ నిర్వహించాలని ఏకాభిప్రాయం వ్యక్తం చేశారు.

భారీ బహిరంగ సభకు సిద్ధమవుతున్న బీఆర్ఎస్

భారీ బహిరంగ సభ నిర్వహించి కొత్త ఉత్సాహంతో ప్రజాక్షేత్రంలోకి వెళ్లాలని గులాబీ అధినేత కెసిఆర్ నిర్ణయించిన క్రమంలో భారీ బహిరంగ సభకు ఇప్పటి నుంచే ఏర్పాట్లకు శ్రీకారం చుట్టారు. మొత్తం సభకు ఇతర అవసరాలకు దాదాపు 1200 ఎకరాల వరకు అవసరమని అంచనా వేస్తున్న బీఆర్ఎస్ పార్టీ నేతలు రూట్ మ్యాప్ తో పాటు సభ నిర్వహణ స్థలాన్ని ఇటీవల పరిశీలించారు.

పది లక్షల జన సమీకరణ లక్ష్యం

బీఆర్ఎస్ పార్టీ నేతలు పెద్ది సుదర్శన్ రెడ్డి, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, దాస్యం వినయ్ భాస్కర్, వొడితెల సతీష్ బాబు తదితరులు ఇప్పటికే సభా స్థలాన్ని పరిశీలించారు. అధినేత ఆదేశాలతో జన సమీకరణ పైన దృష్టి పెట్టిన నేతలు దాదాపు పది లక్షల మంది జనాభాను సమీకరించాలని ప్లాన్ చేస్తున్నారు .బహిరంగ సభతో సత్తా చాటాలనే ప్లాన్

ఈ రజతోత్సవ సభతో పార్టీ సత్తా చాటాలని ప్లాన్ చేస్తున్న గులాబీ నేతలు రాష్ట్రంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో ఈ సభకు జన సేకరణతో పాటు సభకు వచ్చే వారికి అందుకు తగ్గట్టు ఏర్పాట్లు కల్పించడానికి సిద్ధమవుతున్నారు. చింతలపల్లి, దామెర శివారులోని స్థలాన్ని బీఆర్ఎస్ (మిగతా 4 లో)

## పాస్టర్ ప్రవీణ్ పగడాల హత్యా విషయంలో విచారణ ఎందుకు ఆలస్యమౌతుంది?



నివాస్ న్యూస్ ప్రతినిధి

ప్రపంచ మానవ హక్కుల పరిరక్షణ కమిషన్ జాతీయ ఉపాధ్యక్షులు డా పీటర్ నాయక్ లకావత్ ఏపీ సీఎంకు ట్వీట్ చేశారు. సీఎం చంద్రబాబు నాయుడుకు ట్వీట్ చేస్తూ, పాస్టర్ ప్రవీణ్ పగడాల హత్యపై రెండు రాష్ట్రాల్లో ఉన్నా క్రైస్తవ సమాజానికి పలు అనుమానాలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్న దానిపై స్పందిస్తూ, విచారణ వేగవంతం చేయాలని ఒకవేళ ఇక్కడ జాప్యం జరుగుతే ఈ కేసును వెంటనే సిబిఐ దర్యాప్తునకు ఆదేశించండి అని డా పీటర్ నాయక్ అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో క్రైస్తవ సమాజం ఇప్పటికే బాధల్లో ఉంటే కొందరు కేసును తప్పుదోవపట్టించడానికి రకరకాలుగా ఇతర కమ్యూనిటీ నుండి రెచ్చగొడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఇది చాలా సునీతమైన విషయం శాంతిభద్రతలకు విఘతం కలిగించకుండా తగిన చర్యలు తీసుకోండి. వీలైతే, తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి మరియు ప్రధాన ప్రతిపక్షంలో ఉన్నా కేటీఆర్ లాంటి ప్రజాప్రతినిధులు స్పందించాలని క్రైస్తవ సమాజం కోరుతోంది. కేసును తప్పుదొవపట్టిస్తున్నారని క్రైస్తవ సమాజం ఆందోళన వ్యక్తం చేస్తోంది. దయచేసి ఎటువంటి పక్షపాతం లేకుండా దర్యాప్తు నిర్వహించాలి

## తెలిస్తే చెప్పండి



నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మేడ్చల్ జిల్లా : జవహర్ నగర్ లో ఆదివారం రోజు ఉదయం 6:00 సమయంలో బాలాజీ నగర్ వెంకటేశ్వర కాలనీ కమాన్ దగ్గర ఒక గుర్తు తెలియని వ్యక్తి వయసు సుమారు(32) సంవత్సరాల గల వ్యక్తి కమాన్ దగ్గర రోడ్డు పక్కన అపస్మారక స్థితిలో పడి ఉండగా చుట్టుపక్కల వారు 100 నెంబర్ కు ఫోన్ చేసి పోలీసువారికి తెలుపగా వెంటనే పోలీసు అక్కడికి చేరుకొని అతనిని చూసి వెంటనే108 అంబులెన్స్ ని పిలిచి ప్రథమ చికిత్స చేయించగా అతనికి ఫిట్స్ వచ్చినదని తెలిపినారు. వెంటనే అట్టి వ్యక్తిని అదే అంబులెన్స్లోగాంధీ హాస్పిటల్ కి తరలించారు. అతను చికిత్స పొందుతూ గాంధీ హాస్పిటల్ లో ఈరోజు ఉదయం 5 గంటలకు మృతి చెందినట్లు గాంధీ హాస్పిటల్ డ్యూటీ డాక్టర్లు తెలియజేయడం జరిగింది.కావున పైన తెలిపిన వ్యక్తిని ఎవరైనా గుర్తుపట్టినచో లేదా ఆచూకీ తెలిసినచో జవహర్ నగర్ పోలీసువారికి తెలియజేయగలరని మనవి.

## గోడపత్రిక ఆవిష్కరణ.



నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం మాగనూర్ మండలం బైరంపల్లి గ్రామంలో.మారెమ్మ అవ్వ జాతరను పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులు గోడపత్రికను ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతర సందర్భంగా దేవాలయంలో విశేష పూజలు ఉంటాయని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్

భగవాన్ శ్రీ సత్యసాయిబాబా
సేవాసమితి సేవలు అభినందనీయం
ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి




పటాన్ చేరు: మార్చ్ 31 (నివాస్ న్యూస్ ప్రతినిధి)

సమాజ సేవలో శ్రీ భగవాన్ సత్యసాయి బాబా సేవాసమితి సేవలు అభినందనీయమని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. వేసవికాలం సందర్భంగా ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు పటాన్చెరు పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో ఏర్పాటుచేసిన శ్రీ భగవాన్ సత్యసాయిబాబా చలివేంద్రాన్ని సోమవారం ఉదయం ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వేసవికాలంలో చలివేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చడం స్ఫూర్తిదాయకమన్నారు. అనంతరం సత్యసాయి బాబా పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## దేశ వ్యాప్తంగా కులగనణన చేపట్టాలి,

### తెలంగాణ రాష్ట్రంలో పెంచిన బీసీ రిజర్వేషన్ల బిల్లును పార్లమెంటులో ఆమోదించాలి



నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా

మేడ్చల్ జిల్లా: చర్లపల్లి రైల్వేస్టేషన్ నుండి చారిత్రాత్మకంగా మొదటిసారిప్రత్యేక రైలు ద్వారా వేలాది మందితో ఢిల్లీ వెళుతున్న సందర్భంగా బీసీల చలో ఢిల్లీ,బీసీల పోరుగర్జన మహా ధర్నాకు తరలివెళుతున్న ప్రత్యేక రైలును జెండా ఊపి ప్రారంభించిన జాతీయ బీసి సంక్షేమ సంగం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణా ప్రభుత్వం అసెంబ్లీలో బీసీ లకు 42% రిజర్వేషన్ బిల్లును అమోదించిన సందర్భంగా, కేంద్రప్రభుత్వం పార్లమెంట్ లో బీసీ రిజర్వేషన్ బిల్లును ప్రవేశ పెట్టి ఆమోదింప చేయాలని డిమాండ్ చేసారు. లేని పక్షంలో నిరసన కార్యక్రమాలను దేశవ్యాప్తంగా ఉదృతం చేస్తామని, మోదీ ప్రభుత్వం బీసీ రీసర్వేషన్ బిల్లును అమోదిస్తే బీజేపీ ప్రభుత్వానికి ఢిల్లీలోనే బహిరంగ సభ ద్వారా అభినందనలు తెలియచేస్తామని, లేనియెడల ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహిస్తామని,ఏప్రిల్ రెండవ తారీకు జరిగే సభ ట్రైలర్ మాత్రమేనని, మునుముందు సినిమా చూపెడుతామని శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు.

## నూతన రైస్ మిల్లును ప్రారమించిన ఎమ్మెల్యే



నివాస న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా.మక్తల్ నియోజకవర్గం కుమార్ లింగం పల్లి గ్రామ శివారులో జయంత్ ఇండస్ట్రీ వారి నూతనంగా నిర్మించిన రైస్ మిల్లును ప్రారంభించిన మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు గౌరవ డా"వాకిటి శ్రీహరి దేవరకద్ర శాసన సభ్యులు జి. మధుసూధన్ రెడ్డి ,బీకేఆర్ ఫౌండర్ బాలకృష్ణ రెడ్డి ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు చెన్నయ్య సాగర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కృష్ణారెడ్డి,వివేక వర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు నూతన సంవత్సరాన్ని ఆహ్వానిస్తూ పాల్వంచ లో పంచాంగముల పంపిణీ





నివాస్ న్యూస్ ప్రతినిధి పాల్వంచ

పాల్వంచ పట్టణం కిన్నెరసాని రోడ్డు అల్లూరి సెంటర్లో గల శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయము నందు అర్చకులు గొడవర్తి రంగనాథాచార్యులు,రవి కుమార్ ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు నిర్వహించారు. ఈ ఉగాది ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారి జీవితాల్లో సంతోషాలు నింపాలని కోరుకుంటూ పాల్వంచ పట్టణంలోని వివిధ దేవాలయాలలోని అర్చకులకు మరియు పాల్వంచ పట్టణము నందలి పురోహితులకు శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేస్తూ సుమారుగా 150 కి పైగా పంచాంగముల పంపిణీ కార్యక్రమం జరిపామని ఆలయ అర్చకులు గొడవర్తి రంగనాథాచార్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గొడవర్తి తిరువెంగళాచార్యులు మరియు గొడవర్తి అప్పలాచార్యులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం మాగనూర్ మండలంలో. ముస్లీం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మాగనూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నెల రోజుల పాటు నియమ నిష్ఠలతో ఉపవాస దీక్షలు చేసి ముస్లీం సోదరులకు మాగనూరు మండల కేంద్రం ఈద్గా వద్ద రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన మాగనూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, చక్రపాణి రెడ్డి నరసింహారెడ్డి ఉదయ్ కుమార్ మాజీ సర్పంచ్ రాజు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దండు. ఆనంద్ బి.రాహుల్ ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు



## ముస్లీం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే





నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం. నెల రోజుల పాటు నియమ నిష్ఠలతో ఉపవాస దీక్షలు చేసి ముస్లీం సోదరులకు మక్తల్ నియోజకవర్గ కేంద్రం ఈద్గా వద్ద రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు డా వాకిటి శ్రీహరి ,బీకేఆర్ ఫౌండర్ బాలకృష్ణ రెడ్డి ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## బంజారా లంబాడి భాషను గుర్తించడం సంతోషకరం విషయం లంబాడ లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్..

హనుమకొండ జిల్లా మార్చి 31 నివాస్ న్యూస్ ప్రతినిధి:-

హనుమకొండ జిల్లా గుండ్ల సింగారం విలేజ్ లో లంబాడ లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్ మాట్లాడుతూ ప్రజలు మాట్లాడే గోర్ బోలి భాషను రాజ్యాంగం లోని 8 ఎనిమిదో షెడ్యూల్లో చేర్చాలని ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానించడం సంతోషకరమని రాష్ట్రంలో 40 లక్షల పైగా ఉన్న బంజారా గిరిజనులను భాషను గుర్తించి ప్రత్యేక హెూదా కోసం తీర్మానించిన ప్రభుత్వానికి రుణపడి ఉంటామన్నారు గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ అమలు చేయాలన్నారు రాష్ట్రం బంజారాలు 40 లక్షల పైగా ఉన్న జనాభా కాబట్టి ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా ప్రభుత్వం నుంచే వచ్చే సబ్సిడీ పథకాలను అమలు చేయాలని ఎస్టీ కార్పొరేషన్ లో ఉన్న గత బకాయి చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది లంబాడా లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా రాజు నాయక్ ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ కన్వీనర్ ప్రభుత్వాన్ని కోరడం జరిగింది



## రాజీవ్ యువ వికాస దరఖాస్తుల గడువు పెంపు


హైద్రాభాధ్ నివాస్ న్యూస్. మార్చి 31

తెలంగాణలో యువతకు ఆర్థిక చేయూత అందించేందుకు ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కీలక పథకం రాజీవ్ యువ వికాస. అయితే ఈ పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు చివరి తేదీ ఏప్రిల్ 5. అయితే దరఖాస్తుల స్వీకరణలో రాష్ట్ర సర్కార్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాజీవ్ యువ వికాస దరఖాస్తుల గడువును ఏప్రిల్ 14 వరకు పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు డిప్యూటీ సీఎం మల్లు భట్టీ విక్రమార్ ఓ ప్రకటన జారీ చేశారు. అయితే ఈ పథకానికి అప్లై చేసుకునే వారికి మరో వెసులుబాటును కల్పించారు. తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్నవారికి ఆదాయ ధృవీకరణపత్రం అవసరం లేదని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలు, పురుషులకు ఒక్కొక్కరికి రూ.4 లక్షలకు తగ్గకుండా ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించనుంది. ఇందుకోసం ఆయా కార్పొరేషన్లకు రూ.6 వేల కోట్ల నిధులు కేటాయించింది సర్కార్. 18 ఏళ్ల నుంచి 55 ఏళ్లు కలిగిన వారు ఈ పథకానికి అర్హులు. అయితే ఒక రేషన్ కార్డు మీద ఒక లబ్ధిదారుడు మాత్రమే ఈ పథకాన్ని పొందనున్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం

ఆంద్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చ్ 31

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకానికి సంబంధించి రెండు కీలక నిర్ణయాలు తీసుకుంది. దివ్యాంగ విద్యార్థులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఇకపై వారు పింఛను తీసుకోవడానికి ప్రతి నెలా ఊరికి రావాల్సిన అవసరం లేదు. లిఏప్రిల్ 1 నుంచి దివ్యాంగ విద్యార్థుల పింఛన్ డబ్బుల్ని ప్రభుత్వం డీబీటీ విధానం ద్వారా నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లోనే డబ్బులు జమ చేస్తుంది. డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ (డీబీటీ) ద్వారా వారి బ్యాంకు ఖాతాల్లోనే డబ్బులు జమ చేస్తారు. దివ్యాంగుల కోటాలో రూ. 6 వేల నుంచి రూ. 15 వేల వరకు పింఛను పొందుతున్నవారు ఉన్నారు.. రాష్ట్రవ్యాప్తంగా



ఒక్కో సచివాలయ ఉద్యోగి కనీసం 50 మందికి పంపిణీ చేస్తారని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. పింఛన్లు పంపిణీ బాధ్యతలను గ్రామ/వార్డు సచివాలయాల ఉద్యోగులకు అప్పగించారు

# ఘనంగా రంజాన్ వేడుకలు

## నూతన దుస్తులు, తీపి వంటకాలతో వేడుకలు





**నివాస్ న్యూస్ ప్రతినిధి**

ఉమ్మడి కొత్తగూడ మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు రంజాన్ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. సోమవారం ముస్లింల పవిత్ర రంజాన్ వేడుకల్లో భాగంగా ప్రత్యేక ప్రార్థన సందర్భంగ కొత్తగూడ మజీద్ ఏ అర్ఫాత్ అధ్యక్షులు మహ్మద్ అజ్మీర్ సమక్షంలో అంగరంగ వైభవంగా ఈద్ గాలను హంగు అర్బటాలతో ఏర్పాటు చేశారు. గత నెల రోజుల పవిత్ర రంజాన్ మాస ఉపవాస దీక్షలు ఆదివారం నాటితో ముగియడంతో సోమవారం రంజాన్ వేడుకలను ముస్లిం సోదరులు వేకువ జామున తల స్నానాలు చేసి నూతన వస్త్రాలు ధరించి చిన్న పెద్ద అంతా కలిసి ప్రత్యేక ఈదుల్ ఫితర్ నమాజు కై కొత్తగూడ ఈద్ గా చేరుకున్నారు.. మౌలానా ముదస్సిర్ ఖురాన్ పటించి ప్రత్యేక నమాజ్ ఈదుల్ ఫితర్ నమాజ్ పాటించారు. చిన్న, పెద్ద అంతా ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకొని అలై బలై చేసుకున్నారు. అక్కడి నుండి నేరుగా ముస్లిం సోదరులంతా ఖబ్రస్తాన్ చేరుకొని సమాధుల వద్ద పూలు సమర్పించి నివాళులు అర్పించారు. అనంతరం తమ తమ ఇళ్లను చేరుకొని తల్లి దండ్రుల ఆశీర్వాదం తీసుకొని కుటుంబ సభ్యులకు, బందువులకు శుభాకాంక్షలు తెలియజేసి ఇరుగు పొరుగు వారికి తీపి పదార్థాలు పంపించి ఇళ్లల్లో వండిన రకరకాల వంటకాలు కుటుంబ సమేతంగా ఆరగించారు. ఈ వేడుకల్లో ముస్లీం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో యాకుబ్ పాషాలు,సర్వర్,పాషా,దస్తగిరి,అన్వర్,హైమద్,టియుడబ్ల్యూజే (ఐజేయు) కొత్తగూడ మండల అద్యక్షులు సల్మాన్ ,ఖాజా,సయ్యద్,తదితరులు పాల్గొన్నారు.

# నారా లోకేష్ కు స్వాగతం పలకడానికి ర్యాలీ గా బయలుదేరి వెళ్లిన 75వ వార్డు టీడీపీ శ్రేణులు

**గాజువాక, నివాస్ న్యూస్,**

మార్చి 31 ఈ రోజు విశాఖపట్నం నుండి పాత గాజువాక మీదుగా అనకాపల్లి వెళ్తున్న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువ నాయకులు , విద్యా ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ స్వాగతం పలకడానికి 75వ వార్డు కార్పొరేటర్ మరియు జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ , పులి లక్ష్మిబాయి సూచనలతో విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ ఉపాధ్యక్షులు పులి వెంకట రమణారెడ్డి ఆధ్వర్యములో 75వ వార్డు టీడీపీ శ్రేణులు 75వ వార్డు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి ర్యాలీ గా బయలుదేరి వెళ్ళారు ఈ కార్యక్రమంలో



నమ్మి అప్పారావు, ములకలపల్లి పెంటయ్య, దొమ్మేటి పెరుమాల్,మొల్లి అప్పల నాయుడు, పులి శ్రీరామ రెడ్డి, మొల్లి రమణ, నీలాపు అప్పల రెడ్డి మొల్లి అప్పారావు, పులి చిన పెంటయ్య రెడ్డి, టేకేటి అప్పారావు, దొమ్మేటి నాగరాజు, మొల్లి అప్పారావు,టేకేటి పెంటయ్య, యంపాడ అప్పల రెడ్డి,మొల్లి రమణ(అక్తర్),దొమ్మేటి సోము నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వారిని దర్శనం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు





**మంగపేట మండలం నివాస్ న్యూస్ మార్చి 31**

సోమవారం రోజు మంగపేట మండలం లోని హేమచల శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారిని దేవస్థానం కు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మైల జయరాం రెడ్డి ఆధ్వర్యంలో వెళ్లి స్వామి వారిని దర్శనం చేసుకొని మే నెలలో రానున్న కల్యాణ మహోత్సవం కు కావాల్సిన వసతులు తెలుసుకోని భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు తగిన ఏర్పాట్లు రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి / స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యే విధంగా చూస్తామని ఆలయ ప్రధాన అర్చకులు శేఖర్ అయ్యగారికి శాలువా తో సత్కరించారు ఈ కార్యక్రమం లో. జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు గుమ్మడి సోమయ్య,జిల్లా ఉపాధ్యక్షులు వల్లిపల్లి శివయ్య,జాతీయ మిర్చి టాస్పోర్ట్ డైరెక్టర్ నాసిరెడ్డి సంబశివారావు,జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు,జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కాటబోయిన నర్సింహారావ్,జిల్లా కార్యదర్శి పూజారి సమ్మయ్య,మండల ఉపాధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి కారుపోతుల నర్సయ్య గౌడ్,ఎస్సి సెల్ మండల అధ్యక్షులు పళ్ళికొండ యాదగిరి,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు చాద మల్లయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చౌలం వెంకటేశ్వర్లు, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు టీవీ హీదయతుల్లా,సింగల్ విండో డైరెక్టర్ గంటా సునీత రామారావు, సీనియర్ నాయకులు. సున్నం ఆనందం,వెంగల బుచ్చిరెడ్డి,గంగినేని శేషగిరి,తుమ్మల ముఖర్జీ, బోనుగు హనుమంతరావు,గడ్డం చిరంజీవి, ఎర్రంగారి సురేష్,నిమ్మల రాంబాబు, లక్ష్మన్, మరియు మండల సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దైవదర్శనానికి వెళ్లిన యువతిపై సామూహిక అత్యాచారం

## పోలీసుల అదుపులో ఆరుగురు నిందితులు



**నాగర్ కర్నూల్ నివాస్ న్యూస్ మార్చి 31**

నాగర్ కర్నూలు జిల్లా ఊర్కొండ మండలంలో ఈ దారుణం చోటుచేసుకుంది. అసలేం జరిగిందంటే.. మహబూబ్నగర్ జిల్లాకు చెందిన ఓ యువతి తన బంధువుతో కలిసి ఊర్కొండ మండలంలోని ఊర్కొండపేట ఆంజనేయ స్వామి ఆలయంలో మొక్కులు తీర్చుకోవడానికి శనివారం సాయంత్రం వచ్చింది. స్వామివారిని దర్శించుకున్న అనంతరం రాత్రి ఆలయం ప్రాంగణంలోనే నిద్ర చేయాలనుకున్నారు. ఈ క్రమంలో యువతి కాలకృత్యాలు తీర్చుకునేందుకు సమీపంలోని గుట్ట ప్రాంతంలోకి వెళ్ళింది. ఆమె వెంట బంధువు కూడా వెళ్లారు. అక్కడే ఉన్న 8 మంది యువకులు యువతి వెంట వచ్చిన బంధువుపై దాడి చేశారు. అనంతరం అతడి కాళ్లు, చేతులు కట్టేశారు. అనంతరం యువతిని గుట్ట ప్రాంతంలో నిర్మానుష్య చోటుకు తీసుకువెళ్లి యువకులు ఆమెపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. బాధితుల ఫిర్యాదు మేరకు ఉరుకొండ పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు. నిందితులను ఊర్కొండ పేటకు చెందిన 8 మందిగా గుర్తించారు. యువతిపై అఘాయిత్యానికి పాల్పడిన వారిలో ఆరుగురిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు సమాచారం. మరో ఇద్దరి జాడ కోసం పోలీసులు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

# ఏపీలో రేపటి నుంచి మరో ఉచిత సిలిండర్ మంత్రి నాదెండ్ల



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చ్ 31**

ఏపీలో దీపం2 పథకం కింద ఇప్పటి వరకు 99 లక్షల మందికి ఉచిత గ్యాస్ సిలిండర్ అందించామని మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. లబ్ధిదారులకు ఏప్రిల్ 1 నుంచి జులై 31 మధ్య మరో సిలిండర్ ఇస్తామని చెప్పారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు. విశాఖలో మాట్లాడుతూ ఉత్తరాంధ్ర యువతకు ఉపాధి కల్పించాలని పవన్ కళ్యాణ్ తపన పడుతున్నారని చెప్పారు. త్వరలోనే భారీ పెట్టుబడులు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు.

# నాటుసార స్థావరాలపై పోలీసుల దాడులు



**కొత్తగూడెం నివాస్ న్యూస్ మార్చి 31**

భద్రాది కొత్తగూడెం జిల్లాలో నిషేధిత గుడుంబా తయారు చేస్తున్న స్థావరాల పై పోలీసులు ఈరోజు మధ్యాహ్నం మెరుపు దాడి చేశారు. గుడుంబా స్థావరాలను ధ్వంసం చేసిన సంఘటన ఆదివారం భద్రాద్రి కొత్త గూడెం జిల్లా కరకగూడెం మండల పరిధిలో చోటు చేసుకుంది. సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. కరక గూడెం మండల పరిధిలోని కౌలూరు అటవీ ప్రాంతంలో కొందరు రహస్య స్థావరాలను ఏర్పాటు చేసుకొని నిషేధిత గుడుం బా తయారు చేస్తున్నట్లు తెలియడంతో కరకగూడెం ఎస్ఐ రాజేందర్ తన సిబ్బందితో గుడుంబా స్థావరాలపై మెరుపు దాడి నిర్వహించారు. ఈ దాడులలో గుడుంబా తయారీకి వినియోగించే సుమారు 3000 లీటర్ల పానకాన్ని గుర్తించి, ధ్వంసం చేశారు. నిషేధిత కుటుంబాలు ఎవరైనా తయారు చేసిన, విక్రయించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు. కరకగూడెం మండలంలో ఎవరైనా వ్యక్తులు గుడుం బాను తయారుచేసిన, అమ్మిన డయల్ 100 లేదా, స్థానిక పోలీస్ స్టేషన్లో తగిన సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.

# హైదరాబాద్ నగర భవిష్యత్ కోసం హెచ్‌సీయూ విద్యార్థులు పడుతున్న ఆరాటం గొప్పది కేటీఆర్

**హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 31**

కేటీఆర్ హైదరాబాద్ నగరం, విశ్వవిద్యాలయ భవిష్యత్ కోసం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు పడుతున్న ఆరాటం చాలా గొప్పదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం పాటుపడుతున్న విద్యార్థులపైన ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గమైన అణచివేతకు పాల్పడుతుందని కేటీఆర్ మండిపడ్డారు. యూనివర్సిటీకి చెందిన విద్యార్థులు కేటీఆర్ తెలంగాణ భవన్‌లో కలిశారు. వారి పోరాటానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంఆ ఆయన మాట్లాడుతూ.. 'తొలి దశ తెలంగాణ ఉద్యమం తర్వాత హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయడం జరిగింది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కాలక్రమంలో అనేక పేరు ప్రఖ్యాతలు సాధించుకుంది. అక్కడ చదివిన విద్యార్థులు దేశ విదేశాల్లో గొప్ప సేవ చేస్తున్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ దేశానికి తలమానికంగా ఉన్న విద్యాసంస్థల్లో ఒకటిగా ఉన్నది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు ఎలాంటి స్వార్థం లేకుండా సమాజ హితం కోసం చేస్తున్న గొప్ప పోరాటం ఇది . హైదరాబాద్ నగర భవిష్యత్తు కోసం విశ్వవిద్యాలయ భవిష్యత్తు కోసం పడుతున్న ఆరాటం చాలా గొప్పది' అన్నారు.

హెచ్‌సీయూ విద్యార్థులకు సెల్యూట్ చేస్తున్నాం

'ఈ మధ్య కొత్తతరం పిల్లల్లో విద్యార్థుల్లో పోరాట స్ఫూర్తి తగ్గిందని అప్పుడప్పుడు బాధపడతాం. కానీ, ఇలాంటి సరైన సందర్భంలో యూనివర్సిటీ విద్యార్థులు చూపెడుతున్న తెగువ, వారి పోరాటానికి సెల్యూట్ చేస్తున్నాం. ఇక్కడున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సూటిగా కొన్ని ప్రశ్నలను విద్యార్థుల తరఫున పార్టీ తరఫున అడుగుతున్నాం. రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీ విద్యార్థులపైన, యూనివర్సిటీ భూములపైన రాజకీయం చేస్తున్నది? వందల బుల్డోజర్లను, హిటాచి యంత్రాలను పెట్టి అక్కడున్న చెట్లను, జంతువులను, చంపి మరీ వేగంగా కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నది? ఎందుకు ఇంత వేగంగా భూముల కబ్జాకు ఆరాటపడుతున్నదో చెప్పాలి ? అంటూ డిమాండ్ చేశారు. గచ్చిబౌలి నానక్‌రామ్‌గూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ఏరియాలో నగరం విస్తృతంగా పెరిగింది. ఒక కాంక్రీట్ జంగల్‌గా మారింది. భారత దేశంలోని ఏ నగరంలో అంత తక్కువ విస్తీర్ణంలో భారీగా నగరం అభివృద్ధి చెందలేదు. కోట్లాది చదరపు అడుగుల నివాస గృహాలు నిర్మాణం అవుతున్నాయి. పశ్చిమ హైదరాబాద్‌కి ఊపిరినిచ్చే కొన్ని గ్రీన్ ప్రాంతాలలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ, దాని చుట్టూ ఉన్న ప్రాంతాలే. పశ్చిమ హైదరాబాద్‌లో భవిష్యత్తులో ఢిల్లీ మాదిరి ఊపిరి పీల్చుకోవడమే కష్టం అయ్యే పరిస్థితి ఏర్పడుతున్నది'




అంటూ ఆందోళన వ్యక్తం చేశారు.

భవిష్యత్‌కు కొత్త భరోసా

'సెంట్రల్ యూనివర్సిటీ చుట్టూ ఉన్న హరితాన్ని అలాగే ఉంచితే భవిష్యత్తుకు కొంత భరోసా ఉంటుంది. ఒక ఎన్విరాన్మెంటల్ ఇంపాక్ట్ అసెస్మెంట్ అనేది చేయకుండా ఏ విధంగా ఈ 400 ఎకరాలు అమ్ముతారని విద్యార్థులు అడుగుతున్నారు. ఈ 400 ఎకరాలను అమ్మేముందు జరిగే పర్యావరణ నష్టం ప్రభావంపై అధ్యయనం చేయాలి అని అడుగుతున్నారు. 2003లో ఐఎంజీ భారత అనే కంపెనీకి క్రీడా సదుపాయాల కోసం ఈ 400 ఎకరాలను కేటాయించింది. కేవలం స్టేడియాలు క్రీడా శిక్షణకు సంబంధించిన మౌలిక వసతులను ఏర్పాటు చేసేందుకు గత ప్రభుత్వాలు భూములను ఆ సంస్థకు ఇచ్చింది. కానీ ఈ ప్రభుత్వం అదే ప్రాంతంలో 400 ఎకరాలలో కోట్లాది చదరపు అడుగుల నిర్మాణాలు చేపట్టి కాంక్రీట్ జంగల్‌గా మార్చే ప్రయత్నం చేస్తున్నది. 21 సంవత్సరాల తర్వాత కేసు తేలింది. కానీ, ప్రభుత్వం మాత్రం వెంటనే ఆ భూములను అమ్మి రూ. 30వేలకోట్లు సేకరించాలని ప్రయత్నం చేస్తుంది. రేవంత్ రెడ్డి ఆస్తులు అమ్మడం, అప్పులు తేవడం అనే ఎజెండాను ప్రజలు నిర్ణయిస్తారు. ఫ్యూచర్ సిటీ 50 వేల ఎకరాలలో కడతామని చెప్పి ప్రచారం చేసుకుంటున్నారు. ఫార్మాసిటీ భూములతో పాటు మరో 30 వేల ఎకరాలు సేకరించి నూతన నగరం కడతామంటున్నారు. ఇప్పటికే వేల ఎకరాల భూమి మీకు అందుబాటులో ఉన్నప్పుడు 45 వేల ఎకరాలను అమ్ముకునే ప్రయత్నం ఎందుకు చేస్తున్నారని కేటీఆర్ ప్రశ్నించారు. 45వేల ఎకరాలు ప్రభుత్వానికి అందుబాటులో వచ్చే ఈ తరుణంలో 400 ఎకరాలపైన ఎందుకు ఇంత దారుణంగా దాష్టీకంగా వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వం సమాధానం చెప్పాలి' అంటూ డిమాండ్ చేశారు. అడ్డమొచ్చిన విద్యార్థులను ఆడబిడ్డలను లాగి పడేసి దుస్తులను చించి మరీ దుశ్శాసనుడి మాదిరి వ్యవహరించి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెగబడుతున్నది అంటూ ధ్వజమెత్తారు.

# హెచ్ సి యు భూములపై తెలంగాణ ప్రభుత్వం కీలక ప్రకటన




**హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 31**

ఆ 400 ఎకరాల భూమి ప్రభుత్వానిదేప్రాజెక్టులో సెంట్రల్ యూనివర్సిటీ భూములు లేవు అభివృద్ధికి ఇచ్చిన భూముల్లో చెరువు లేదు న్యాయ పోరాటం ద్వారా భూమిని దక్కించుకున్నాం- తెలంగాణ ప్రభుత్వం.

# సీఎం రాష్ట్రానికా తన నియోజక వర్గానికా?

అశ్వారావుపేట :**నివాస్ న్యూస్ ప్రతినిధి** సీఎం గా ఎవరైనా రాష్ట్ర నలుదిక్కులా సమాన అభివృద్ధికి కృషి చేస్తారని కానీ నేటి సీఎం రేవంత్ రెడ్డి మాత్రం తన స్వంత నియోజక వర్గం ఒక్క కొడంగల్ లోనే రూ. 10 వేల కోట్ల తో పనులు చేయిస్తూ,వచ్చే ఐదేళ్లలో మరో రూ. 10 వేల కోట్ల కేటాయిస్తానని ప్రకటించడాన్ని బట్టి ఆయన రాష్ట్రానికా లేక తన స్వంత నియోజక వర్గానికా అనే అనుమానాలు సామాన్య ప్రజానీకానికి సైతం తలెత్తుతున్నాయని టీటీడీపీ లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి అప్పారావు అన్నారు. సోమవారం అశ్వారావుపేట లో నియోజక వర్గం ఇంచార్జి కట్రం స్వామి దొర అధ్యక్షతన ఏర్పాటు విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇలాంటి ఆయన వైఖరిని తెలంగాణ తెలుగు దేశం పార్టీ తరపున ఖండిస్తున్నాం అని అన్నారు. మీరు ముఖ్యమంత్రి గా ఉన్నది రాష్ట్రానికా లేక కొడంగల్ కా? అని ప్రశ్నించారు. మా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సీతారామ ప్రాజెక్టుకు ఏమో అరకొర నిధులు ఇచ్చి చేతులు దులుపుకుని,ఒక పక్క టీఆర్ఎస్ తో కుమ్మక్కై దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుంది అంటారు. మీరేమో రాష్ట్ర బడ్జెట్ మొత్తం తీసుకువెళ్ళి మీ కొడంగల్, హైదరాబాద్ లో పెట్టుకుంటూ మొత్తం తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాలకు అన్యాయం చేస్తారా అని అన్నారు.

# వినాయకపురం జాతర ఎఫెక్ట్

అశ్వారావుపేట :**నివాస్ న్యూస్ ప్రతినిధి** మండలంలోని వినాయక పురంలో గల చిలకలగండి ముత్యాలమ్మ జాతర సందర్భంగా రాకపోకల నియంత్రణకు నివారణ చర్యలు చేపట్టారు. ఈ దేవాలయం అశ్వారావుపేట - బూర్గంపాడు ప్రధాన రహదారిలో ఉండటంతో గత నాలుగు రోజులుగా జరుగుతున్న జాతర లో భక్తులు రద్దీ అధికం అయింది. ఆదివారం రాత్రి దేవాలయం కు చేరడానికి వాహనాలు అధిక సంఖ్యలో రావడంతో ట్రాఫిక్ జామ్ అయి గంటలు తరబడి భక్తులు వాహనాల్లో నే ఉండాల్సి వచ్చింది. ఈ కారణంగా సోమవారం ఈ మార్గంలో ప్రయాణించే భారీ వాహనాలను ఊట్లపల్లి నుండి వేదాంతం పురం,వాగొడ్డుగూడెం, రామన్నగూడెం,పండు వారి గూడెం మల్లాయిగూడెం మీదుగా వినాయక పురం కాలనీ బై పాస్ వరకు దారి మళ్లించి నట్లు ఎస్. హెచ్. ఓ యయాతి రాజు తెలిపారు.

# ఏళ్ళ నాటి సమస్యకు పరిష్కారం

అశ్వారావుపేట :**నివాస్ న్యూస్ ప్రతినిధి** ప్రజా సేవ చేయాలనే తపన,చేయించాలనే ఉత్సాహం ఉండాలే ఎలాంటి పని అయినా చిటికెలో జరిగిపోతుంది. మండల పరిధిలోని అచ్యుతాపురం ఏజెన్సీ పంచాయితి లో తట్టు కోళ్ళ నాగేశ్వరరావు ఇంటి నుండి పెద్ద నూతి చలక మీదుగా వేజల్ల మురళి ఇంటి వరకు ఏళ్ళ తరబడి అపరిష్కృతంగా ఉన్న అంతర్గత వీధి సమస్యకు ఎట్టకేలకు మోక్షం కలిగింది. దాదాపు 60 ఏండ్లు ఉనికి గల ఈ పెద్ద నూతి చలక వీధికి ఎన్నో ఏండ్లుగా పంచాయితీ రోడ్ గా తీర్చిదిద్దాలని గత కాలం పాలక వర్గాలు ప్రయత్నం చేసినా ఫలితం దక్కలేదు. గత అయిదేళ్లు పంచాయితీ సర్పంచ్ గా ఉన్న నాగలక్ష్మి భర్త కొల్లు చంద్రం గతంలో ఎమ్మెల్యే లకు,నేడున్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కు గ్రామం తరుపున ప్రతిపాదనలతో కూడిన వినతి పత్రం అందజేసారు.

# హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుపై టోల్ ఛార్జీల పెంపు




హైద్రాబాద్ నివాస్ న్యూస్ మార్చ్ 31

రేపటినుండి అమలులోకి రానున్న కొత్త టోల్ ఛార్జీలు కారు, జీపు, లైట్ వాహనాలకు కిలోమీటర్‌కు రూ. 2.34 నుండి రూ. 2.44కు పెంపు మినీ బస్, ఎల్సీవీలకు కిలోమీటర్‌కు రూ. 3.77 నుండి రూ. 3.94కు పెంపు 2 యాక్సిల్ బస్సులకు కిలోమీటర్‌కు రూ. 6.69 నుండి రూ. 7కు పెంపు భారీ వాహనాలకు కిలోమీటర్‌కు రూ. 15.09 నుండి రూ. 15.78కు పెంపు

# ముస్లిం సోదర సోదరీమణులకు పవిత్ర రంజాన్ శుభాకాంక్షలు.




ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చ్ 31

నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు, ఖురాన్ పఠనం, ప్రార్ధనలతో ముగిసింది. జకాత్ పేరుతో సాటి వారిని ఆదుకునే దయా గుణం ముస్లిం వర్గంలోని మానవత్వానికి ప్రతిరూపం. పేద కుటుంబాల సముద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు అల్లా దయవల్ల విజయవంతం కావాలని కోరుకుంటూ.. అందరికీ పవిత్ర రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. . నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి

# ప్యాసింజర్ రైలు భోగిలను పెంచాలి




అమలాపురం నివాస్ న్యూస్ ప్రతినిధి మార్చి 31 :డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వర్కర్స్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు దేవాదుల సూర్యనారాయణ మూర్తి అధ్యక్షతన,పార్టీ కార్యాలయంలోసమావేశమైంది.కేంద్ర ప్రభుత్వ రైల్వే శాఖ ఆంధ్రప్రదేశ్లో నడుస్తున్న రైల్వే శాఖ రైలు యొక్క ప్యాసింజర్లు ఎక్స్‌ప్రెస్ బోగిలను పెంచాలని, కేవలం మూడు బోగీలు మాత్రమే రైల్వే శాఖ ఇస్తోందని,సాధారణ ప్రయాణికులకుసాదూర ప్రాంతాలకు వెళ్లే వారికి ఇబ్బంది కలుగుతోందని, పండగలు, స్కూలు కాలేజీలు సెలవు దినాల్లో రైల్వేప్రయాణంచాలాఇబ్బందికరంగా ఉంటోంది, కేంద్ర రైల్వే శాఖ ఆంధ్రప్రదేశ్ రైల్వే శాఖ పై చిన్న సూపు చూస్తోందని, కేంద్ర రైల్వే బడ్జెట్ లో ఎప్పుడూ కూడా ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక స్థానాన్ని చూపడం లేదని, గ్రామీణ ప్రాంతాల నుండి రైల్వే లేను ఉన్నప్పటికీ కూడా బోగిల తక్కువ ఉండటం వలన ప్రయాణ సౌకర్య ఆ సౌకర్యంగా ఉంటున్నాయని, రైల్వే బోగిల్లు జనరల్ కంపార్ట్మెంట్లో హిజ్రాల యొక్క వేధింపులు ఎక్కువగా పాసింజర్లపై ఉంటున్నాయిని, రైల్వే శాఖ వీటిని అరికట్ట బాధ్యత ఉన్నదని, ఇప్పటికైనా రైల్వే శాఖ ఆంధ్రప్రదేశ్ రైల్వే లైన్లో నడిచే ప్రధాన జోనాల్లో రైల్వే భోగిల్లుపెంచాలని, కోనసీమలో ఉన్నటువంటి కోటిపల్లి నర్సాపురం రైల్వే లైన్ వేగవంతం చేసి పనులు పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పితాని బేబీ రావు, కొనుకు వెంకటేశ్వరరావు,సాధనాల రామకృష్ణ,గానుగుల సత్యనారాయణ, కెత సోమేశ్వరరావు,కుష్మే నరసింహారాజు తదితరులు పాల్గొన్నారు.

# కోదండరాముని విగ్రహ ప్రతిష్ట



నివాస్ న్యూస్ ప్రతినిధి మార్చి 31 :కొత్తపేట మండలం ఏనుగుమహల్ లో అంగరంగ వైభవంగా జరిగిన శ్రీ కోదండరాముని విగ్రహ ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పాల్గొని స్వామి వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాస్, ధరణాల రామకృష్ణ, సిద్ధంశెట్టి సత్యనారాయణ మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ కోదండ రామాలయంలో పంచాంగ శ్రవణం



అమరావతి నివాస్ న్యూస్ ప్రతినిధి అమరావతి మెయిన్ రోడ్ లో గల శ్రీ కోదండ రామాలయంలో నూతనంగా ఎంపికైన సింగల్ ట్రస్ట్ చైర్మన్ పారేపల్లి నారాయణ ఆధ్వర్యంలో శ్రీ నాగేశ్వర శర్మ పంచాంగ శ్రవణం నిర్వహించిన అనంతరం నాగేశ్వర శర్మకు ఆలయ కమిటీ వారు ఘనంగా దృశ్యాలువాతో సన్మానించారు .శ్రీ విశ్వావసునామ సంవత్సర ఉగాది వేడుకల సందర్భంగా ఆలయంలో పంచాంగ శ్రవణాన్ని వీక్షించేందుకు ఆర్యవైశ్య నాయకులు చేగు రాము పారేపల్లి రాధాకృష్ణ పులిపాటి కుమార్ పెండ్యాల శ్రీనివాసరావు ఆర్యవైశ్య మహిళా అధ్యక్షురాలు పారేపల్లి పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ గంగ భవాని అమ్మవారి తిరునాళ్ల కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే..



కావలి నివాస్ న్యూస్ ప్రతినిధి ఘన స్వాగతం పలికిన ఆలయ కమిటీ సభ్యులు, టిడిపి నాయకులు,పట్టణ ప్రజలు.. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే.. 50 లక్షల రూపాయలతో సిమెంటు రోడ్లు వేపిస్తానని పట్టణ ప్రజలకు హామీ ఇచ్చిన ఎమ్మెల్యే.. కావలిని కనకపట్నం చేయడమే ధ్యేయమని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు.. కావలి పట్టణంలో లత హాల్ సెంటర్లో శ్రీ గంగ భవాని అమ్మవారి తిరుణాళ్ళలో భాగంగా శ్రీ గంగ భవాని ఉత్సవ కమిటీ సభ్యులు నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు,టిడిపి నాయకులు, పట్టణ ప్రజలు ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీ గంగ భవాని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ దేవత శ్రీ గంగమ్మ తల్లి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని అన్నారు. ప్రతి ఒక్కరు పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని కోరుకున్నానన్నారు. మోడీ,సీఎం చంద్రబాబు,పవన్ కళ్యాణ్,లోకేష్ ఆశీస్సులతో కావలి కనకపట్నం కాబోతుందని తెలిపారు. కావలి నియోజకవర్గ ప్రజలు నా వెంట ఉన్నారన్న నమ్మకంతో చంద్రబాబు అడిగిన వనరులు అన్నీ సమకూరుస్తున్నారని అన్నారు. మీరు వేసిన ఓటు వృథా కాకుండా మంచి పాలన అందిస్తానని,కావలిని కాపు కాస్తానని తెలిపారు. ఎన్నో ఏళ్లుగా రాకపోకలకు ఇబ్బందులు పడుతున్న పెద్దపవని రోడ్డులో అండర్ పాస్ బ్రిడ్జిని ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. అలాగే లతా హాల్ సెంటర్లో ఉత్సవాలకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా 50 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్లకు శ్రీకారం చుట్టపోతున్నామని అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు.. ఉత్సవాల సమయంలో ఇలా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రజలకు వినోదాన్ని అందిస్తున్న శ్రీ గంగ భవాని ఉత్సవ కమిటీ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ గంగా భవాని ఉత్సవ కమిటీ సభ్యులు,ఆలయ కమిటీ సభ్యులు,అమ్మవారి భక్తులు,టిడిపి నాయకులు కార్యకర్తలు,అభిమానులు భారీగా పాల్గొన్నారు..

# చెన్నూరు గ్రామ సమస్యలపై మాజీ ఇరిగేషన్ బోర్డు డైరెక్టర్ మాలేపాటి రవీంద్రనాయుడు




కావలి నివాస్ న్యూస్ ప్రతినిధి .దగదర్తి మండలం, చెన్నూరు గ్రామ సమస్యలపై మాజీ ఇరిగేషన్ బోర్డు డైరెక్టర్ మాలేపాటి రవీంద్రనాయుడు అక్కడి వారితో సమావేశమయ్యారు. చెన్నూరు సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా వీరితోపాటు నీటి సంఘం అధ్యక్షులు మాలేపాటి సుధాకర్ నాయుడు, తెలుగుదేశం పార్టీ నేతలు పందల రమణమ్మ, నిజాం అంకబాబు, సిహెచ్ సీనయ్య, మర్లపాటి కృష్ణయ్య, అద్దంకి రమణయ్య, గుంటూరు రమేష్ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, చెన్నూరు గ్రామ ప్రజలు అత్యధిక సంఖ్యలో ఉన్నారు.

# చిన్నపాలెం ఈద్గాలో రంజాన్ వేడుకలు

పరవాడ (అనకాపల్లి జిల్లా) :నివాస్ న్యూస్ ప్రతినిధి పవిత్ర రంజాన్ పర్వదినాన్ని మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా గొల్లగుంట,చిన్నపాలెం, ఇస్లాంపేట, పెదపాలెం, దేవాడ, వాడచీపురుపల్లి, ఎన్టీపీసీ తదితర ప్రాంతాల్లో సోమవారం ఈద్గాల వద్దకు అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. రావాడ పంచాయతీ పరిధిలో గొల్లగుంట గ్రామ ముస్లిం సోదరులు ప్రత్యేక నమాజ్ చేయుటకు చిన్నపాలెం ఈద్గాలో పాల్గొన్నారు. ఒకరికొకరు ఆలింగం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ముస్లిం పెద్దలు మాట్లాడుతూ ప్రేమ, సోదర భావం, శాంతికి చిహ్నమే రంజాన్ పర్వదినమన్నారు.

## మొదటి పేజ్ తరువాయి

# ఓరుగల్లు దద్దరిల్లిపోయేలా బీఆర్ఎస్ భారీ బహిరంగ సభటార్గెట్ ఫిక్స్

నేతలు ఇప్పటికే అక్కడ కొంతమంది రైతులతో నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ కూడా తీసుకున్నారు.

ట్రాఫిక్ ప్రాబ్లమ్ లేకుండా రూట్ మ్యాప్ ఏర్పాట్లు

సభకు తరలి వచ్చే వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ సమస్య చోటు చేసుకోకుండా రూట్ మ్యాప్ ను సైతం సిద్ధం చేస్తున్నారు. ఆర్టీసీ బస్సులతో పాటు ఇతర వాహనాలు 40 నుంచి 50 వేల వరకు వస్తాయని అంచనా వేస్తున్నారు. అందుకు తగ్గట్టు ఏర్పాట్లు చేయడం పైన ఫోకస్ చేశారు. ఎక్కడికక్కడ నిర్వహణ కమిటీలను ఏర్పాటు చేసి ఎటువంటి అసౌకర్యాలు లేకుండా సభను నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నారు. సభకు వచ్చే జనాల కోసం పదిలక్షల వాటర్ బాటిళ్లు, మజ్జిగ ప్యాకెట్లు సరఫరా చేయాలని నిర్ణయించారు.

# మతసామరస్యం ప్రజా సంస్కృతి కాపాడుకుందాం ఉగాది రంజాన్ సందర్భంగా నూతన చలివేంద్రం






నివాస్ న్యూస్ ప్రతినిధి పొన్నూరు: మత సామరస్యం ప్రజా సంస్కృతి కాపాడుకుందాం ఉగాది రంజాన్ పురస్కరించుకొని కుల మత రాజకీయాలకు అతీతంగా మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు తిరుమలశెట్టి ఉమాశంకర్ నేతృత్వంలో ఎండల తీవ్రత దృశ్య పాదాచార్యులకు మరియు డ్రైవర్లకుదాహార్తి తీర్చేందుకు పొన్నూరు పట్టణ తెలగాపాలెం వంగవీటి మోహన రంగా బొమ్మ దగ్గర చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది పొన్నూరు ఫైర్ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ కె ప్రసాద్ రావు శ్రీ కోదండ రామాలయం దేవస్థానం పాలకు మండలి సభ్యులు అల్లం సాంబయ్య చుండూరు హనుమయ్య వీరి చేతుల మీదగా ఈ చలివేంద్రాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఫైర్ ఆఫీసర్ ప్రసాదరావు మాట్లాడుతూ మనిషి ఉన్నతంగా జీవించడం గొప్ప కాదని పదిమందికి ఉపయోగపడేలా జీవించడం తోటి వారికి ఆపదలో సహాయం అందించడం గొప్పతనం అని సంస్థ సభ్యులను ఉమాశంకర్ ను కొనియాడారు అల్లం సాంబయ్య మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి అండగా ఉంటూ తెలగ పాలెం సెంటర్ వద్ద చలివేంద్రం పెట్టడం ఎంతోమందికి ఉపయోగపడుతుందని కులం మతం ప్రాంతం లేకుండా ఎంతోమందికి రక్తదానం చేస్తూ ఆదర్శంగా నిలిచిన బ్లడ్ వెల్ఫేర్ సంస్థఅని కొనియాడారు ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు తిరుమల శెట్టి ఉమాశంకర్ ట్రెజరీ చిలకపాటి సింహాద్రి ఈసీ నెంబర్ పోలిశెట్టి విజయకుమార్ గోపిశెట్టి సురేష్ చిల్లా అనిల్ నాయుడు తిరుమల శెట్టి మేఘనాథ్ తదితరులు పాల్గొన్నారు

# దేశాన్ని వెంటాడుతున్న నైపుణ్యాభివృద్ధి కొరత




యశోదా నగర్ (తిరుపతి) నివాస్ న్యూస్ ప్రతినిధి భారతదేశంలో నైపుణ్యాభివృద్ధి కొరత వెంటాడుతున్నదని అవసరాలను బట్టి కాక, ఆదాయాలను బట్టి విద్య అందించడం మారిన తర్వాత ఈ ధోరణి మరింత ప్రబలిందని వక్తలు అన్నారు. ఆదివారం నాటి ఉదయం తిరుపతి యశోదా నగర్ లోని వేమన విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో 25 కంప్యూటర్లతో కూడిన అత్యాధునికమైన శిక్షణా కేంద్రాన్ని తిరుపతి జిల్లా ఐదవ అడిషనల్ కోర్టు జడ్జి జి. రామ గోపాల్ ప్రారంభించారు. కంప్యూటర్లను తిరుపతి ఐఐటి డైరెక్టర్ ప్రొఫెసర్ కెఎన్ సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ రంగాలకు చెందిన అతిథులు, ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. శిక్షణా కేంద్రం ప్రారంభం సందర్భంగా జరిగిన సభను ఉద్దేశించి జడ్జి జి. రామ్ గోపాల్, ఐఐటి డైరెక్టర్ ప్రొఫెసర్ కేఎన్ సత్యనారాయణలు ప్రసంగించారు. వారి ప్రసంగంలో దేశంలో ఒక ఇంజనీరు ఉంటే పదిమంది డిప్లమా హోల్డర్స్ ఉండాలని ఒక డిప్లమా హోల్డర్ కు పదిమంది ఐటిఐ నిపుణులు ఉండాలనేది విధానమని గుర్తు చేశారు. కానీ దేశం దీనికి పూర్తి వ్యతిరేక దిశలో నడుస్తున్నదని ఇంజనీర్లు కుప్పలు తెప్పలుగా మార్కెట్లోకి వస్తున్నారని వారి కింద పని చేయాల్సిన ఐటిఐ, డిప్లమా అర్హతతో ఉండాల్సిన నైపుణ్యం కలిగిన కార్మికుల కొరత విపరీతంగా పెరిగిందని గుర్తు చేశారు. కంప్యూటర్ లేని జీవితం ఊహించలేనిమని, కృత్రిమ మేధా భవిష్యత్తును శాసించనున్నదని ఐఐటి డైరెక్టర్ సత్యనారాయణ గుర్తు చేశారు. తిరుపతి ఆధ్యాత్మిక క్షేత్రం స్థానంలో విద్యా, వైద్య కేంద్రం గాను, ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్ గాను దినదినాభివృద్ధి చెందుతున్నదని ఆయన సోదాహరణంగా వివరించారు. దేశంలో తిరుపతి సాంకేతికత, పరిశోధన, విద్యా, వైద్య రంగాలకు కేంద్రంగా, ఉన్నత ప్రమాణాలు కలిగిన ప్రాంతంగా అభివృద్ధి చెందుతున్నదని వివరించారు. ఇది వెనుకబడిన రాయలసీమ ప్రాంతానికి తోడ్పడుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ అధీనంలోని జాతీయ నైపుణ్యాభివృద్ధి సంస్థ తరపున సర్టిఫికెట్లను ప్రధానం చేయడానికి కృషి చేయాలని, తమ వంతు సహకారాన్ని అందిస్తామని అన్నారు. జడ్జి రామ్ గోపాల్ ప్రసంగిస్తూ 75 ఏళ్ల రాజ్యాంగ అనుభవాలను క్రోడీకరించుకుంటే నేటికీ అనేకమంది సామాజిక న్యాయానికి నోచుకోవడం లేదని, సామాజిక దృక్పథం ఉన్నవారు పరిమితమవుతున్నారని, ఇలాంటి పరిస్థితుల్లో సమాజంలోని ఈతి బాధలను పట్టించుకునే వేమన విజ్ఞాన కేంద్రం లాంటి కేంద్రాల అవసరం ఎంతగానో ఉందని వివరించారు. వేమన విజ్ఞాన కేంద్రం నైపుణ్యాభివృద్ధిలో అత్యున్నత ప్రమాణాలను సాధిస్తుందన్న ఆకాంక్షను జడ్జి రాంగోపాల్ వ్యక్తపరిచారు. తాను జడ్జిగా ఉన్నప్పుడు ఏలూరు జైలును సందర్శిస్తే ఆశ్చర్యకరమైన విషయాలు తన దృష్టికి వచ్చాయని చిన్నచిన్న నేరాలు చేసి నేర ప్రవృత్తికి అలవాటు పడిన 200 మందిని తాను స్వయంగా పరిశీలించానని వీరిలో బీటెక్, పిజి, డిగ్రీ స్థాయికి మించి చదివిన వారే అత్యధికులని వివరించారు. చదివిన చదువులకు ఉపాధికి సంబంధం లేని పరిస్థితి ఏర్పడిన రీత్యా ఈ దురదృష్టకరమైన పరిణామం కొనసాగుతున్నదని గ్రామాల నుంచి వలసలు పెరిగాయని గుర్తు చేశారు. వేమన విజ్ఞాన కేంద్రంలోని కార్యకర్తలు అంకితభావంతో విజ్ఞాన కేంద్రాన్ని నిర్వహిస్తున్నారని, తమ వ్యక్తిగత అవసరాలను పక్కనపెట్టి సమాజ సంక్షేమం కోసం పనిచేస్తున్న వారి కృషిని ఆయన అభినందించారు. వేమన విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలోని కంప్యూటర్ ల్యాబ్ లో అన్ని రకాల కోర్సులను నామమాత్రపు ఖర్చుతో విద్యార్థులకు, ఉద్యోగులకు, రిటైర్డ్ ఉద్యోగులకు, ప్రొఫెషనల్స్ కు, ఇంటి వద్దన ఉండే మహిళలకు నేర్పించడం ముదావహమని కొనియాడారు. ఈ కార్యక్రమానికి టెంకాయల దామోదరం అధ్యక్షత వహించగా తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ మాజీ కార్యదర్శి జి. వెంకటనారాయణ, సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ డిప్యూటీ డైరెక్టర్ టి. విక్రమ్ రెడ్డి, సీనియర్ న్యాయవాది మట్టా పురుషోత్తం రెడ్డి, ఎలక్ట్రో స్టీల్ కాస్టింగ్ లిమిటెడ్ శ్రీకాళహస్తి జనరల్ మేనేజర్ దొరై రాజ్, ఉప విద్యాశాఖాధికారి బాలాజీ, ఎంబీ విజ్ఞాన కేంద్రం విజయవాడ బాధ్యులు పిన్నమనేని మురళీకృష్ణ, పిచ్చాటూరు ఎంఈఓ హేమమాలిని తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమాన్ని వేమన విజ్ఞాన కేంద్రం ప్రధాన కార్యదర్శి మల్లారపు నాగార్జున, ముఖేష్, ముని లక్ష్మి, తహిరున్నిసా, లక్ష్మీనారాయణ, రెడ్డప్ప, రఫీ, గురునాథం తదితరులు నిర్వహించారు..

# అసలైన సాంప్రదాయ ఉగాది పచ్చడి




పుత్తూరు :నివాస్ న్యూస్ ప్రతినిధి పుత్తూరు పట్టణంలో వాకర్స్ అసోసియేషన్ వారు ఆదివారం ఉగాది సందర్భంగా అసలైన సాంప్రదాయ దుస్తులను ధరించి కొత్త ఏడాదికి ఆహ్వానించారు. వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కేఎల్ మూర్తి, వాకర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి, వాకర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవి రాజు, వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ రావిళ్ళ మాధవ నాయుడు ఆధ్వర్యంలో ఉగాది పచ్చళ్ళు మాజీ అధ్యక్షులు డాక్టర్ శ్రీధర్ రాజు సహకారంతో (ఉగాది) విశ్వా వసు నామ సంవత్సర శుభాకాంక్షలతో వినూత్నంగా అంబేద్కర్ సర్కిల్ నందు నేటి తరానికి రాబోయే తరానికి ఉగాది అసలైన సాంప్రదాయం గురించి తెలియజేస్తూ రోడ్లో పాదచారులకు, ప్రజలకు షడ్రుచుల ఉగాది పచ్చడిని పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వాకర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ముని కృష్ణయ్య, గోపికృష్ణ గుణశేఖర్ రెడ్డి, రఫీ అహ్మద్, కేకేసి కాలేజ్ కుప్పయ్య శెట్టి, వైస్ చైర్మన్ కే నరసింహారావు, వాకర్స్ సభ్యులందరూ పాల్గొన్నారు.

# డాక్టర్ జాస్తి వీరాంజనేయులు కి ముఖ్యమంత్రి ఉగాది పురస్కారం అందజేత



అమరావతి **నివాస్ న్యూస్ ప్రతినిధి** అఖిల భారత పం చాయితీ పరిషత్ జాతీయ ఉపాధ్యక్షులు మరియు అమరావతి అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ జాస్తి వీరాంజనేయులు ప్రతిష్టాత్మకమైన ఉగాది పురస్కారాన్ని అందుకున్నారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నారు. గత కొన్నేళ్లుగా జాస్తి చేస్తున్న సామాజిక సేవను గుర్తించి ఏపీ ప్రభుత్వం ఆయనను సన్మానించి కృష్ణవేణి తల్లి షీల్డును బహుకరించింది. గతంలో 2017 వ సంవత్సరంలో కూడా ఉగాది పురస్కారం, రాష్ట్ర ప్రభుత్వ శ్రమశక్తి అవార్డు, ముఖ్యమంత్రి నుంచి అందుకున్నారు ముఖ్యమంత్రితో పాటు మంత్రులు కొల్లు రవీంద్ర, కొలుసు పార్ధసారథి, కందుల దుర్గేష్, ఆనం రామనారాయణ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్,ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి ఏవి రాజమౌళి ఎమ్మెల్యేలు, చైర్మన్లు ఉన్నారు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు శ్రీ విశ్వా వసు ఉగాది పర్వదినం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు నూతన తెలుగు సంవత్సరాది శుభాకాంక్షలు తెలిపి శ్రీ వెంకటేశ్వర స్వామి షీల్డ్ ని బహూకరించారు పల్నాడు జిల్లా అమరావతి మండల పరిధిలోని పెద మద్దూరు గ్రామానికి చెందిన డాక్టర్ జాస్తి వీరాంజనేయులుకు ఉగాది పర్వదినం నాడు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించే ప్రతిష్టాత్మకమైన ఉగాది పురస్కారం లభించటంపై సర్వత్రా హర్షం వ్యక్తమౌ తుంది. అఖిల భారత పంచాయతీ పరిషత్ (దిల్లీ) జాతీయ ఉపాధ్యక్షులుగా, అమరావతి డెవలప్మెంట్ కమిటీ చైర్మన్, ఆంధ్రప్రదేశ్ పంచాయతీ పరిషత్ రాష్ట్ర చైర్మన్, ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంక్షేమ సంఘం ముఖ్య సలహాదారుగా,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఉమ్మడి గుంటూరు బ్రాంచ్ పాట్రన్ గా సామాజిక సేవారంగంలో ఉన్నతమైన సేవలను అందిస్తూ అమరావతి ప్రాంత అభివృద్ధికి తోడ్పా టు నందిస్తూ ఇతర దేశాల్లో కూడా అమరావతి గురించి ప్రచారాన్ని నిర్వహించారు రాష్ట్రస్థాయి మరియు జాతీయస్థాయిలో గ్రామపంచాయతీలు స్థానిక సంస్థల బలేపేతం అయ్యేవిధంగా స్థానిక సంస్థలకు నిధులు విధులు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదింపులు జరిపారు అనేక రాష్ట్రాల్లో పర్యటించారు సర్పంచులను చైతన్య పరిచారు దిల్లీ కి అనేక పర్యాయములు వెళ్లి ఆంధ్రప్రదేశ్ లో నూతన కేంద్ర పురావస్తు శాఖ అమరావతి సర్కిల్ కార్యాలయం ఏర్పాటు కోసం ఆ శాఖ కేంద్ర మంత్రులను కార్యదర్శులను అధికారులను వ్యక్తిగతంగా కలిసి కృషి చేశారు, రాజధాని అమరావతి లోనే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉండాలని కేంద్ర ప్రభుత్వంతో ప్రధాని కార్యాలయంతో లేఖల ద్వారా సంప్రదింపులు జరిపారు అనేక సాంస్కృతిక సంస్థల కార్యక్రమాలకు హాజరవుతూ కళాకారులను ప్రోత్సహిస్తున్నారు దేశ విదేశాల్లో ఉన్న అమరావతి బౌద్ధ శిల్ప సంపదను తిరిగి అమరావతికి తీసుకువచ్చే దానికోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదింపులు జరుపుతూ ఉన్నారు రాష్ట్రంలో ఎన్నో చారిత్రక ప్రాంతాల అభివృద్ధి కోసం లేపాక్షి,గండికోట అమరావతి,శాలిగుండం, శంకరం, గుంటుపల్లి, నాగార్జునకొండ తదితర చారిత్రక ప్రాంతాలకు యునెస్కో గుర్తింపు కోసం ఎన్నో సంవత్సరాలుగా కృషి చేస్తున్న వీరాంజనేయులుకు ఉగాది పురస్కారంలభించటంపై పెదమద్దూరు గ్రామస్తులు, పలువు రురాజకీయనేతలు,సర్పంచ్ లు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు గతంలో కూడా డాక్టర్ జాస్తి వీరాంజనేయులు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నుంచి అవార్డులు అందుకున్నారు ఈ సందర్భంగా డాక్టర్ జాస్తి వీరాంజ నేయులు మాట్లాడుతూ భవిష్యత్లో కూడా తన వంతుగా రాష్ట్ర జాతీయ స్థాయిలో సామాజిక సేవ కొనసాగిస్తానని తెలిపారు ఇంత ప్రతిష్టాత్మకమైన అవార్డుకు నేను చేసిన సేవలను గుర్తించి ఎంపిక చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అవార్డు ఎంపిక కమిటీ చైర్మన్, అవనిగడ్డ శాసనసభ్యులు రాష్ట్ర ఎథిక్స్ కమిటీ చైర్మన్ మాజీ మంత్రివర్యులు మండలి బుద్ధ ప్రసాద్, రాష్ట్ర చైర్మన్ లు పొడపాటి తేజస్విని, గుమ్మడి గోపాలకృష్ణ ఇతర కమిటీ సభ్యులకు, సీఈఓ ఆర్ మల్లికార్జున రావు కు కృతజ్ఞతలు తెలిపారు

# భక్తిశ్రద్ధలతో ఈద్గా వద్ద ప్రార్థనలు నిర్వహించిన ముస్లిం సోదరులు





ఉలవపాడు మార్చి 31**నివాస్ న్యూస్ ప్రతినిధి** ముస్లింలు పవిత్ర ఉపవాసాలు ముగింపు రోజే రంజాన్ పండుగ దీనిని ఈద్-ఉల్-ఫితర్ అంటారు. ఇది ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు జరుపుకునే ముఖ్యమైన పండుగ ఇది ఒక రోజు జరుపుకునే పండుగ కాదు నెల రోజులు పాటు ఉపవాస దీక్షలు తర్వాత నోరు తీపి చేసుకుంటూ ఒకరినొకరు శుభాకాంక్షలు చెప్పుకుంటూ చేసుకొనే పండుగ రంజాన్ పండుగ. ఈ పండుగను పురస్కరించుకొనిఉలవపాడు లో ముస్లింలు భక్తి శ్రద్ధలతో రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. మండువేసవిలో చిన్న పెద్ద తేడా లేకుండా నెలరోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలు ఆచరించిన ముస్లింలు సోమవారం దీక్షలు ముగించుకున్న నేపథ్యంలో ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థన లు నిర్వహించారు. ముస్లిం సోదరులు తాము సంపాదించిన నగదులో కొంత భాగాన్ని రంజాన్ పండుగను పురస్కరించుకుని పేదవారికి దానం చేయడం గొప్ప విషయం. మనుషులంతా ఒక్కటేనని సన్మార్గంలో నడవాలని నీతి నిజాయితీగా బ్రతకాలని కురాన్ లో సూచించిందని వారి ప్రగాఢ నమ్మకం. దేశ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఈద్గా వద్ద ప్రార్థనలు ప్రత్యేక నిర్వహించారు.

# సైకిల్ పై సిపిఎం జాతీయ మహాసభకు



చిత్తూరు:**నివాస్ న్యూస్ ప్రతినిధి** సిపిఎం 24వ ఆల్ ఇండియా మహాసభలు ఏప్రిల్ 2 నుండి 6 వరకు చెన్నైలోని మధురైలో జరగనున్నాయి. ఆరో తేదీన భారీ ప్రదర్శన బహిరంగ సభ జరుగుతుంది. ఈ మహాసభలకు తిరుపతి నుండి మధురైకి మాజీ చిత్తూరు జిల్లా కార్యదర్శి చల్లా వెంకటయ్య, సభ్యుడు కుప్పస్వామి సైకిల్ యాత్ర చేపట్టారు. వారి యాత్ర చిత్తూరుకి చేరుకుంది. గాంధీ విగ్రహం వద్ద సిపిఎం బృందం వారిని స్వాగతించి ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు మాట్లాడుతూ దేశంలోని ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రజల పక్షాన నిలబడుతున్నదని తెలిపారు. ప్రతి మూడు సంవత్సరాలకు జరిగే మహాసభలు ఈ సంవత్సరం మదురైలో జరుగుతున్నాయి.

# తిరుపతి స్మార్ట్ సిటీ పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయండి : స్మార్ట్ సిటీ చైర్మన్, కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్


తిరుపతి **నివాస్ న్యూస్ ప్రతినిధి** స్మార్ట్ సిటీ నిధులతో తిరుపతి నగరంలో జరుగుతున్న పనుల్లో పెండింగ్ ఉన్న వాటిని సకాలంలో నాణ్యతతో పూర్తి చేయాలని స్మార్ట్ సిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ అన్నారు. శుక్రవారం స్మార్ట్ సిటీ ఎం.డి., నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధ్యక్షతన స్మార్ట్ సిటీ 38 వ బోర్డు మీటింగ్ నగరపాలక సంస్థ కార్యాలయంలో జరిగింది. స్మార్ట్ సిటీ లో జరుగుతున్న అభివఅద్ధి పనులను మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.మౌర్య సమావేశంలో వివరించారు. ఈ సమావేశంలో బోర్డు డైరెక్టర్ లు జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, ఇంజనీరింగ్ చీఫ్ మరియు ఇండిపెండెంట్ డైరెక్టర్లు డా.రామచంద్ర రెడ్డి, డా. రమాశ్రీ , డిల్లీ నుండి రవిచంద్ర, పాల్గొన్నారు. బోర్డు మీటింగ్ లో గత బోర్డు మీటింగ్ నిర్ణయాలు, అకౌంట్స్ గురించి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. స్మార్ట్ సిటీ నిధులతో నగరంలో జరుతున్న అభివృద్ధి పనులు పెండింగ్ ఉన్నాయని వాటిని వేగంగా పూర్తి చేయాలని అన్నారు. ఐ ట్రిపుల్ సి ద్వారా నిరంతర పర్యవేక్షణ సాగేలా చూడాలని అన్నారు. నగరంలో సి సి కెమెరాల ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలని అన్నారు.

# బొద్దింకలతో నిండిన గదిలో జాన్వీ బంధిఖానా



బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో క్షణం తీరిక లేకుండా ఉంది జాన్వీ కపూర్. ఈ యంగ్ బ్యూటీ నటించిన మిలీ ఎట్టకేలకు నవంబర్ 4న పెద్ద తెరపైకి వచ్చింది. పాజిటివ్ సమీక్షలతో మిలీ బాక్సాఫీస్ వద్ద బాగానే రాణించిందని ట్రేడ్ వెల్లడించింది. మత్తుకుట్టి జేవియర్ దర్శకత్వం వహించిన ఈ సర్వైవల్-థ్రిల్లర్ లో సన్నీ కౌశల్ - మనోజ్ పహ్వా కూడా ప్రధాన పాత్రలు పోషించారు. ఇది మలయాళ భాషా చిత్రం హెలెన్ కి రీమేక్. ఈ సినిమాని జాన్వీ తండ్రి బోనీకపూర్ స్వయంగా నిర్మించడం ఆసక్తికరం. పాపా బోనీ నిర్మాతగా మొదటి సహకారం జాన్వీకి చాలా ప్రత్యేకమైనది. తన స్పెషల్ సర్వైవల్ డ్రామాను ప్రచారం చేస్తూ తాజాగా జాన్వీ చెప్పిన ఓ సంగతి యువతరంలో హాట్ టాపిగ్గా మారింది. తాను బొద్దింకలతో నిండిన గదిలో ఎందుకు బంధించబడాలనుకుంటోందో జాన్వీ ఈ ఇంటర్వ్యూలో వివరించింది. ఒకవేళ బొద్దింకలతో నిండిన గదిలో బంధించబడితే లేదా మిలీ సినిమాలో లాగా ఫ్రీజర్ లో బంధించబడితే..? ఈ రెండిటిలో ఏది బెస్ట్.. మీరైతే ఏం చేస్తారు? మీ ఫీలింగ్ ఏంటీ? అంటూ హెూస్ట్ జాన్వీ కపూర్ ని సరదాగా ప్రశ్నించారు. దానికి జాన్వీ ఆసక్తికర సమాధానం ఇచ్చింది. నేను ఫ్రీజర్ లోకి తిరిగి వెళ్లలేను. నేను బొద్దింకలతో నిండిన గదిలో బంధించబడితేనే బెటర్ అని చెప్పింది. ఫ్రీజర్లో ఉండటం చాలా కష్టంగా ఉందని కూడా జాన్వీ తెలిపింది. జాన్వీ కపూర్ మిలీ కథాంశం ఆసక్తికరం. ఒక ప్రముఖ ఫాస్ట్ ఫుడ్ ఫ్రాంచైజీలో వెయిటర్ గా పనిచేసి 48 గంటలకు పైగా ఫ్రీజర్ లో బంధించబడిన ఒక అమ్మాయి కథేమిటన్నది తెరపై చూపించారు.

# మరోసారి బోల్డ్ గా ఒంపుల్ని ప్రదర్శించిన ఇషా




టాప్ మోడల్ కం నటి ఇషా గుప్తా పరిచయం అవసరం లేదు. గ్లామర్ షో విషయంలో హద్దులు చెరిపేసి చెలరేగడం ఈ సీనియర్ బ్యూటీ ప్రత్యేకత. ఇన్ స్టా వేదికగా ఇషాగుప్తా ఎప్పటికప్పుడు చెలరేగి అందాలు ఆరబోస్తుంది. తాజాగా ఇషా షేర్ చేసిన బోల్డ్ ఫోటోషూట్ అంతర్జాలంలో దుమారం రేపుతోంది. ఇషాజీ మరోసారి తనదైన శైలిలో చెలరేగారు. ఈషా గుప్తా జెన్నీ ప్యాక్ మన్ ప్లాటినం గ్రే సీక్విన్డ్ గౌనులో వజ్రంలా మెరుస్తోంది. ఫ్లోర్-లాంగ్ గౌనులో త్రీక్వార్టర్ లెంగ్త్ డ్రాప్డ్ స్లీవ్ లో గ్లామర్ ని ఆవిష్కరించిన తీరు కుర్రకారుకు మైండ్ బ్లాక్ చేస్తోంది. మోడల్ కం నటి పర్యావరణవేత్త అయిన ఈషా గుప్తా నటిగా ఇప్పటికే బాలీవుడ్ లో తనదైన ముద్ర వేసింది. తిరుగులేని ఎనర్జీతో స్టైల్ ఐకాన్ గా వెలుగులు విరజిమ్ముతోంది. తన స్టైల్ పై రెగ్యులర్ అప్ డేట్ లతో ఈషా ఇప్పటికే 13 మిలియన్లకు పైగా ఇన్ స్టాగ్రామ్ ఫాలోవర్ల ఫాలోవర్ లను సంపాదించింది. ఈషా గుప్తా నిరంతర ఫ్యాషన్ సెన్స్ పై నేటితరంలో డిబేట్లు సాగుతుంటాయంటే అర్థం చేసుకోవాలి. తాను ఎంచుకున్నది ఎత్నిక్ వేర్ అయినా... ఆరు గజాల పవిట కొంగుతో చీరలో అయినా.. అందమైన గౌనులో అయినా తన డ్రెస్సింగ్ సెన్స్ నుంచి కళ తిప్పుకోవడం అంత ఈజీ కాదు. ఈషా గుప్తా జెన్నీ ప్యాక్ మన్ ప్లాటినం గ్రే సీక్విన్డ్ గౌలో ఒంపులు రంగరించిన తీరుపై చర్చా సాగుతోంది. ఇషాజీ ఫ్యాషన్ ప్రపంచపు మహారాణి. రక రకాల ఫ్యాషన్ దుస్తులకు స్టైలింగ్ చేస్తూ మోడల్ గా అదరగొడుతుంటుంది. తన ఇన్ స్టాగ్రామ్ ఫోటోలలో ప్రయోగాలతో పాటు కాలానుగుణ వస్త్రధారణలతో తన ఆసక్తిని తరచుగా ప్రదర్శిస్తుంది. తళతళా మెరిసే దుస్తులతో ప్రతిసారీ డ్రీమ్ గాళ్ ని తలపిస్తుంది. మెరిసే గౌనులో ఈషా మరోసారి కళ్ళు తిప్పుకోనివ్వని ట్రీటిచ్చింది. ఈసారి జెన్నీ ప్యాక్ మన్ రాక్ ల నుండి ప్లాటినం గ్రే గౌనును ఎంచుకుంది. ఆమె ఫ్లోర్-లాంగ్ గౌనులో త్రీక్వార్టర్ లెంగ్త్ డ్రెప్డ్ స్లీవ్ తో ఆకట్టుకుంది. స్ట్రెయిట్ హెయిర్ నిగనిగల అందాలతో మెరిపించింది ఇషా. ఇషా గుప్తా టాలీవుడ్ కి సుపరిచితం. కానీ ఇక్కడ నటించేందుకు ఎక్కువ ప్రాధాన్యతనివ్వలేదు. రామ్ చరణ్ వినయ విధేయ రామాలో హాట్ ఐటమ్ నంబర్ తో కట్టి పడేసినా ఆ తర్వాత కనిపించలేదు. 'జన్నత్' సినిమాతో బాలీవుడ్ లో లాంచ్ అయింది. ఆ తర్వాత అక్కడ బాగానే అవకాశాలు వస్తున్నాయి. కాలేజ్ డేస్ నుంచి సినిమాలంటే ఆసక్తి. దీంతో ఈషా మోడలింగ్ రంగంలోకి అడుగు పెట్టింది. ఆ తర్వాత ఎన్నో అందాల పోటీల్లో పాల్గొంది. ఫెమినా మిస్ ఇండియా పోటీల్లోనూ నెగ్గింది. చివరిగా బాలీవుడ్ లో నటిగా స్థిరపడింది. ప్రస్తుతం ప్రపంచ సుందరి పోటీలకు ఎంపికయ్యే మోడల్స్ కి ఇషా జీ శిక్షణను అందిస్తున్నారు. ఫెమీనా మిస్ ఇండియా జడ్జిగానూ ఇషా కు చాలా అనుభవం ఉంది. ఇటీవల బాబీ డియోల్ తో కలిసి 'ఆశ్రమ్ సీజన్ 2'లో ఈషా చివరిగా కనిపించింది. పలు భారీ చిత్రాలకు ఇషా గుప్తా సంతకాలు చేసింది. వాటి వివరాలు వెల్లడి కావాల్సి ఉంది.

# మల్లె చెండు ఒళ్లంతా చుట్టుకుని కలకలం రేపిన నటి

అందుకే రాగిణి ద్వివేది ఉగాది స్పెషల్ ఫోటోషూట్ తో అభిమానుల ముందుకు వచ్చింది. కొత్తొక వింత పాతొక రోత! పాత సంవత్సరానికి భాయ్ చెప్పి కొత్త సంవత్సరానికి వెల్ కం చెప్పింది కన్నడ నటి రాగిణి ద్వివేది. ఉగాది ఫర్వదినాన్ని పురష్కరించుకుని ఇదిగో ఇలా కొత్తగా కొంగొత్తగా తనని తాను పరిచయం చేసుకుంది. గతాన్ని తలుచుకుని సమయాన్ని వృధా చేసేందుకు రాగిణి సిద్ధంగా లేదు. భవిష్యత్ గురించి మాత్రమే ఆలోచిస్తోంది. అందుకే రాగిణి ద్వివేది ఉగాది స్పెషల్ ఫోటోషూట్ తో అభిమానుల ముందుకు వచ్చింది. ఇదిగో ఇలా మల్లె చెండును ఒంటికి చుట్టుకుని, జెరీ అంచు బంగారు వర్ణం సిల్కు చీరలో దేవతా సుందరిలా మెరిసిపోతోంది. అలా పానుపుపై జేరబడి, మల్లెలను ముంజేతికి కట్టుకుని సువాసన పీలుస్తూ, అసలు రాగిణి ఇచ్చిన ఫోజ్‌లు కుర్రకారులో కలకలం రేపుతున్నాయి. పానుపుపై బంతిపూల దండల మధ్య రాగిణి రసరమ్యంగా మెరిసిపోతోంది. ఒక కొత్త సంవత్సరం, ఒక కొత్త అధ్యాయం - దానిని ఆశ - దృఢ సంకల్పంతో స్వీకరించండి! ప్రతి సూర్యోదయం ఒక కొత్త అవకాశాన్ని తెస్తుంది - దీనిని అద్భుత ప్రారంభంగా చేసుకోండి!

నివాస్ న్యూస్ సినిమా

# మళయాళ భామ 'కుమారి'గా వస్తుంది..!



మళయాళంలో తన నటతో మెప్పిస్తూ వస్తున్న ఐశ్వర్య లక్ష్మి ఈమధ్య తమిళ సినిమాల్లో కూడా సందడి చేస్తుంది. తెలుగులో గాడ్సే సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది ఐశ్వర్య లక్ష్మి. రీసెంట్ గా పొన్నియిన్ సెల్వన్ 1 సినిమాతో కూడా అమ్మడు ఆకట్టుకుంది. సినిమాలో తన పోర్షన్ వరకు అదరగొట్టేసింది ఐశ్వర్య. సినిమాలే కాదు ఓటీటీ వెబ్ సీరీస్ లతో కూడా ఆడియన్స్ ని అలరిస్తుంది అమ్మడు. ఇటీవలే అమ్ము అంటూ ఓ తెలుగు వెబ్ సీరీస్ తో వచ్చిన ఐశ్వర్య లక్ష్మి ఆ సినిమాతో ప్రశంసలు అందుకుంది. ఆ మూవీ తర్వాత కొద్దిపాటి గ్యాప్ తోనే మరో మూవీతో వస్తుంది ఐశ్వర్య. ఈసారి కుమారి అంటూ ఒక మైథలాజికల్ ఫాంటసీ మూవీతో వస్తుంది. ఈ మూవీని నిర్మల్ సహదేవ్ డైరెక్ట్ చేశారు. నెట్ ఫ్లిక్స్ లో ఈ సినిమా నవంబర్ 18 శుక్రవారం రిలీజ్ అవుతుంది. అమ్ము సినిమాతో ఒక ఇంప్యాక్ట్ క్రియేట్ చేసిన ఐశ్వర్య లక్ష్మి కుమారితో కూడా అలరిస్తుందని అంటున్నారు. ఇప్పటికే నెట్ ఫ్లిక్స్ లో వస్తున్న కుమారి మూవీ టీజర్ ట్రైలర్ ఈ సీరీస్ పై ఆసక్తి కలిగించాయి. థియేటర్ లోనే వస్తేనే కాదు తమకు నచ్చిన కంటెంట్ ఎక్కడ రిలీజైనా సరే చూసేస్తున్నారు ప్రేక్షకులు. ముఖ్యంగా సినిమా టికెట్ల రేట్లు పెరగడం.. అంత ఖర్చు పెట్టి సినిమా చూసినా నిరాశపరచడం లాంటి కారణాల వల్ల థియేటర్ లో సినిమాలు చూసేందుకు ఆసక్తి చూపట్లేదు. అందుకే ఓటీటీలకు ఎక్కువ డిమాండ్ పెరిగింది.భాషతో సంబంధం లేకుండా ఓటీటీ లో వెరైటీ కంటెంట్ ఉంటే చాలు ప్రేక్షకులు విరగబడి చూసేస్తున్నారు. వెండితెర మీద అద్భుతాలు చేయాలని అనుకున్న ఔత్సాహిక కళాకారులకు కూడా ఈ ఓటీటీల్లో మంచి అవకాశాలు వస్తున్నాయి. అందుకే ఈమధ్య ఓటీటీల్లో మంచి మంచి కంటెంట్ సినిమాలు వస్తున్నాయి. తెలుగులోనే కాదు ఇతర భాషల సినిమాలు వెబ్ సీరీస్ లు కూడా మన ప్రేక్షకులు చూస్తున్నారు.